విశాలాంధ్ర

కృష్ణా, ఎన్టీఆర్
గుంటూరు, పల్నాడు

గురువారం 31 అక్టోబరు 2024 8 పేజీలు

ప్రజలపై విద్యుత్ భారం వేయొద్దు

సీపీఐ గుంటూరు జిల్లా కార్యదర్శి జంగాల అజయ్‌కుమార్

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : ప్రజలపై భారాలు మోపే విద్యుత్ సంస్కరణలను నిలిపివేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి జంగాల అజయ్‌కుమార్ డిమాండ్ చేశారు. అదేవిధంగా ట్రూ అప్ చార్జీలను నిలిపివేసి ప్రజలపై భారం పడకుండా చూడాలని అన్నారు. విద్యుత్ భారాలకు వ్యతిరేకంగా సీపీఐ నగర సమితి ఆధ్వర్యంలో స్థానిక శంకర్ విలాస్ సెంటర్‌లో బుధవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ముఖ్యఅతిధిగా హాజరైన జంగాల అజయ్ కుమార్ మాట్లాడుతూ అసలే నిత్యజీవితావసర సరుకుల ధరలు ఆకాశాన్నంటుతుంటే, రాష్ట్ర ప్రజల జీవన పరిస్థితులు అంతంతమాత్రంగానే ఉంటే, మూలిగే నక్కపై తాటికాయపడిన చందంగా కూటమి రాష్ట్ర ప్రభుత్వం ప్రజలపై విద్యుత్ భారాలను మోపడం సమంజసం కాదని అన్నారు. తాము అధికారంలోకి వస్తే విద్యుత్ ఛార్జీలు పెంచబోమని రాష్ట్ర ప్రజలకు వాగ్దానం చేసి, వామపక్ష, ప్రతిపక్ష పార్టీలతో కలిసి ఆనాడు విద్యుత్ ఛార్జీల పెంపుదలకు వ్యతిరేకంగా ఆందోళన నిర్వహించిన చంద్రబాబు నాయుడు, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఏరు దాటాక తెప్ప తగలేసిన చందంగా వ్యవహరిస్తున్నారని ఆందోళన వ్యక్తంచేశారు. రూ.8,114 కోట్ల భారాన్ని రాష్ట్ర ప్రజలపై మోపేందుకు సిద్ధమయ్యారని అన్నారు. నవంబర్ మాసం నుంచి ఈ భారాలు వసూలు చేయడానికి విద్యుత్ నియంత్రణ మిగతా 2 లో ...

వరదలు, కరవులతో అల్లాడుతుంటే

విద్యుత్ భారాలా?

సీపీఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్

విశాలాంధ్ర-తిరువూరు: రాష్ట్రంలో ప్రజలు వరదలు, కరువులతో అల్లాడుతుంటే చంద్రబాబు ప్రభుత్వం సర్దుబాటు పేరుతో విద్యుత్ చార్జీల భారం వేయటం దుర్మార్గమని సీపీఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్ అన్నారు. సీపీఐ తిరువూరు నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో నియోజకవర్గ కార్యదర్శి ఎస్.కె నాగుల్‌మీరా అధ్యక్షతన బుధవారం లక్ష్మీపురంలో పెరిగిన ట్రూ అప్ చార్జీలు బిల్లుల భారాన్ని తగ్గించాలని డిమాండ్ చేస్తె విద్యుత్ ఉప కేంద్రం వద్ద నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన దోనేపూడి శంకర్ మాట్లాడుతూ అసలే నిత్యవసర వస్తువులు ధరలు పెరిగి ఆర్థికంగా ఇబ్బందిపడుతుంటే విద్యుత్ చార్జీలు పెంచటం దుర్మార్గం అన్నారు. 2022లో వాడుకున్న విద్యుత్‌కు ఇప్పుడు వినియోగదారుల నుంచి సర్దుబాటు చార్జీలు పేరుతో అనుమతినివ్వడం, రూ.6,072 కోట్ల అదనపు వసూళ్లకు అనుమతి ఇవ్వడం వాగ్దానాలకు పూర్తి భిన్నంగా ఉందన్నారు. విద్యుత్ బిల్లులను నియంత్రిస్తామని, మిగతా 2 లో ...

'ఉచిత ఇసుక'కు

పటిష్ట చర్యలు

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశం కృష్ణా జిల్లా కలెక్టర్ డీకె. బాలాజీ, జేసీ కలెక్టర్ గీతాంజలీ శర్మ బుధవారం నిర్వహించారు. జిల్లాలో ఉచిత ఇసుక విధానం అమలుపై అధికారులను సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మిగతా 2 లో ...

'పల్నాడు' అభివృద్ధికి కృషి చేయాలి

మంత్రి గొట్టిపాటి రవికుమార్

విశాలాంధ్ర-నరసరావుపేట: వెనుకబడ్డ పల్నాడు జిల్లా అభివృద్ధికి కూటమి నాయకులు ఐక్యతతో కృషి చేయాలని జిల్లా ఇన్చార్జి మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. నరసరావుపేట పట్టణంలోని ఓ ప్రైవేట్ హోటల్లో బుధవారం కూటమి నాయకులు, ఎమ్మెల్యేలు ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా టిడిపి అధ్యక్షులు కొమ్మలపాటి శ్రీధర్ అధ్యక్షత వహించారు. సమావేశంలో మంత్రి రవికుమార్ మాట్లాడుతూ పల్నాడు జిల్లాకి ఇంచార్జి మంత్రిగా నేను రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. తెలుగుదేశం పార్టీ గెలిచిన తర్వాత మనం ఏమి చేశామో ప్రజల్లోకి తీసుకెళ్ళాలని పిలుపునిచ్చారు. ఒకేసారి రాష్ట్రంలో 175 అన్నా క్యాంటీన్‌లు ఏర్పాటు చెసిన ఘనత తమ ప్రభుత్వానిదని, డిఎస్సి ద్వారా చదువుకున్న నిరుద్యోగులకు 16 వేల మిగతా 2 లో ...

సారాపై సమరం సాగేనా?

పెరుగుతున్న నాటుసారా విక్రయాలు

ప్రజారోగ్యం, మద్యం విక్రయాలపై ప్రభావం

విశాలాంధ్ర-విస్సన్నపేట : తక్కువ ధరలో నాణ్యమైన మద్యాన్ని ప్రజలకు అందుబాటులోకి తెస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చి అమలుకు ప్రయత్నాలు చేస్తోంది. మరోవైపు ఈ ప్రభావం తమపై పడకుండా నాటుసారా విక్రేతలు తమ జాగ్రత్తల్లో తాము ఉన్నారు. అధికారయంత్రాంగంలో ఉన్న లోపాలే నాటుసారా వ్యాపారులకు ఆసరాగా మారుతున్నాయన్న ఆరోపణలు సర్వత్రా వినిపిస్తున్నాయి. గతంలో ఉమ్మడి కృష్ణాజిల్లాలో నాటుసారా విక్రయాలపై ఎక్సైజుశాఖ ఇచ్చిన నివేదిక ప్రకారం జిల్లాలోని విస్సన్నపేట, చల్లపల్లి ఎక్సైజు సర్కిళ్లు ఎ.1గా గుర్తించారు. నాటుసారా విక్రయాలు, తయారీ, ఎగుమతి నేరాల సంఖ్య అధికంగా ఉండటంతోపాటు, వీటిని అడ్డుకునేవారిపై దాడులు, హత్యాయత్నాలు, ఆస్తుల ధ్వంసం సైతం జరిగే అవకాశమున్న ప్రాంతాలను ఎ.1గా గుర్తిస్తారు. విస్సన్నపేట ఎక్సైజు సర్కిల్ పరిధిలో మిగతా 2 లో ...

పేదలకు ఇళ్ల స్థలాలివ్వాలి

సీపీఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతీ వర ప్రసాద్

విశాలాంధ్ర-నరసరావుపేట: రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలప్పుడు ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు పట్టణాలలో రెండు సెంట్లు గ్రామీణ ప్రాంతాలలో మూడు సెంట్లు ఇళ్ల స్థలాలను వెంటనే పంపిణీ చేయాలని సిపిఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతీ వరప్రసాద్ డిమాండ్ చేశారు. స్థానిక సిపిఐ కార్యాలయంలో బుధవారం జరిగిన నియోజకవర్గ కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ నవంబర్ 18వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో గ్రామీణ పేదలకు పట్టణ ప్రాంత నిరుపేదలకు ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు పట్టణాలలో రెండు సెంట్లు గ్రామాలలో మూడు సెంట్లు ఇళ్లస్థలాలు ఇవ్వాలని, ఇంటి నిర్మాణానికి మిగతా 2 లో ...

వీధి విక్రయదారుల సమస్యలు

పరిష్కరించాలి

విశాలాంధ్ర-విజయవాడ: బుడమేరు వరదలతో నష్టపోయిన వీధి విక్రయదారుల సమస్యలను పరిష్కరించాలని మంత్రి పి.నారాయణను ఆంధ్రప్రదేశ్ వీధివిక్రయదారుల కార్మిక ఫెడరేషన్ మిగతా 2 లో ...

(మొదటి పేజీ తరువాయి)

ప్రజలపై విద్యుత్ భారం వేయొద్దు

మండలి ప్రతిపాదించడం ఆందోళన కలిగిస్తుందన్నారు. తక్షణమే విద్యుత్ ఛార్జీలను ఉపసంహరించాలని, అలాగే మోదీ మిత్రులైన ఆదానికి లాభం చేకూర్చే విధంగా తీసుకొస్తున్న స్మార్ట్ మీటర్లను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో మరో విద్యుత్ ఉద్యమం చేయడానికి వామపక్ష పార్టీలు, ప్రజా సంఘాలు సిద్ధంగా ఉన్నాయని హెచ్చరించారు. నగర కార్యదర్శి కోట మాల్యాద్రి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు గత వైసీపీ ప్రభుత్వం విద్యుత్ ఛార్జీలను 9 సార్లు పెంచిందని గగ్గోలు పెట్టిన చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వం ఇప్పుడు ఏ విధంగా పెంచుతుందని ప్రశ్నించారు. వెంటనే ట్రూ అప్ చార్జీల పేరుతో, సర్‌చార్జీల పేరుతో విద్యుత్ భారాన్ని ప్రజలపై మోపడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని అన్నారు. ట్రూ అప్ ఛార్జిలను ఉపసంహరించుకోవాలని, లేనియెడల విద్యుత్ ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర గౌరవాధ్యక్షులు వెలుగూరి రాధాకృష్ణమూర్తి, జిల్లా కార్యదర్శి మేడా హనుమంతరావు, నగర కార్యవర్గ సభ్యులు జి.సురేష్ బాబు, ఆకిటి అరుణ్ కుమార్, రావుల అంజిబాబు, ఎన్.దేవా నాయక్, నగర సమితి సభ్యులు నూతలపాటి చిన్న, జంగాల చైతన్య, ధూపాటి వెంకటరత్నం, ఆకిటి రామచంద్రుడు, ఇరిగినేని వెంకటేశ్వరరావు, పి.జగన్నాథం, యోగయ్య, మహమ్మద్ పిరా, వీర్రాజు, సురేష్, అంజి, నారాయణ, వలి, శీను తదితరులు పాల్గొన్నారు.

వరదలు, కరవులతో అల్లాడుతుంటే విద్యుత్ భారాలా?

సోలార్ పథకం ద్వారా బిల్లుల భారం తగ్గిస్తామని చెప్పిన కూటమి ప్రభుత్వం 44% బిల్లులు పెంచడం దేనికి నిదర్శనం? అని ప్రశ్నించారు. సీపీఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు తూము కృష్ణయ్య, వ్యవసాయక కార్మిక సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి చిలుకూరు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ వ్యవసాయ రంగానికి గత ప్రభుత్వం స్మార్ట్ మీటర్లు అంటూ నరకం చూపించిందన్నారు. పొలాల్లో బిగించే స్మార్ట్ మీటర్లు పనిచేయక రైతుల అవస్థలు పడ్డారని చెప్పారు. వరి ,పత్తి, కూరగాయలు, మరెన్నో పంట పొలాలకు నీరు సరైన సమయానికి అందించలేక చేతికి వచ్చే పంట కూడా నాశనం అవుతుందంటూ రైతులు గగ్గోలు పెడుతున్నా విద్యుత్ శాఖ పట్టించుకోలేదన్నారు. విద్యుత్ శాఖని గాడిలో పెడతామని కూటమి నాయకులు ఎన్నికల్లో హామి ఇవ్వటంతో ఓట్లు వేసి గెలిపించారని తెలిపారు. హామీలను నెరవేరుస్తారని ఆశతో కార్మికులు,వినియోగదారులు, రైతులకు ఎదురుచూస్తున్నారని చెప్పారు. పొలాల్లో కొత్త లైన్లు వేసి స్మార్ట్ మీటర్లు తొలగించాలని డిమాండ్ చేశారు. పాత పద్ధతిలో విద్యుత్ వినియోగించుకునేలా చూడాలని డిమాండ్ చేశారు. నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి పట్టణ కార్యదర్శి మాలపాటి ఉదయ్, ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ సుభాని, ఏఐటీయూసీ తిరువూరు నియోజకవర్గ కార్యదర్శి కార్పెంటర్ ఎస్‌కే.నాగోల్ మీరా ప్రసంగించారు. అనంతరం విద్యుత్ ఉపకేంద్రం ఇన్‌చార్జ్‌కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో తిరువూరు మండల కార్యదర్శి ఎన్ వనమాలి, గంపలగూడెం మండల కార్యదర్శి ఉన్న సాంబశివరావు, విసన్నపేట మండల పార్టీ కార్యదర్శి ఎం త్యాగరాజు, సీపీఐ ఊటుకూరు శాఖ కార్యదర్శి సిద్దే కొండలరావు, మల్లాది కృష్ణ ,మోతే శోభనాచలం,ఏ కొండూరు మండలం ముచ్చింతల వెంకటేశ్వరరావు, పైడిమల్లి రవి,పార్టీ నాయకులు కార్యకర్తలు వినియోగదారులు తదితరులు పాల్గొన్నారు.

'పల్నాడు' అభివృద్ధికి కృషి చేయాలి

ఉద్యోగాలు కల్పించబోతున్నామన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో కావాలనే మనవాళ్లపై రౌడీషీట్‌లు తెరిచారని ఆ కేసులు గురించి అతి త్వరలో సమీక్ష చేసి కార్యకర్తలకి న్యాయం చేస్తాం మన్నారు. రాబోయే అన్ని ఎన్నికల్లో సమిష్టిగా కృషి చేసి జిల్లాలో విజయం సాధించాలన్నారు. రైతు బాగుంటేనే అందరం బాగుంటాము అనే నాయకులు గుర్తుంచుకోవాలన్నారు. జిల్లా అభివృద్ధి పనుల విషయంలో ఎమ్మెల్యేలను కలుపుకుని ముందుకు వెళతాం అన్నారు. గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ పార్టీలో కష్టపడిన పడిన ప్రతి కార్యకర్తకి న్యాయం జరుగుతుందని, అందరం కలిసి కట్టుగా పనిచేసి జిల్లాని అభివృద్ధి చేసుకుందాం అన్నారు. నరసరావుపేట ఎంపీ లావు కృష్ణ దేవరాయలు మాట్లాడుతూ గడిచిన నాలుగు నెలల్లో జిల్లాలో కొన్ని సమస్యలు పరిష్కరించామన్నారు. మరికొన్ని మిగిలిన సమస్యలను త్వరలోనే సరిచేస్తామని అన్నారు. నరసరావుపేట ఎమ్మెల్యే చదలవాడ అరవింద బాబు, వినుకొండ ఎమ్మెల్యే జివి ఆంజనేయులు మాట్లాడుతూ అందరం కలిసి పల్నాడు జిల్లాని రాష్ట్రంలోనే మొదటి వరుసలో ఉంచుతామని అన్నారు. పల్నాడు జిల్లాలో ఉన్న పెండింగ్ ప్రాజెక్టులపై త్వరలోనే సీఎం చంద్రబాబుని కలుస్తాము అన్నారు. సమావేశంలో ఎమ్మెల్యేలు కన్నా లక్ష్మీనారాయణ, పత్తిపాటి పుల్లారావు, జూలకంటి బ్రహ్మారెడ్డి, భాష్యం ప్రవీణ్, జంగా కృష్ణమూర్తి, డాక్టర్ కోడెల శివరాం కూటమి నాయకులు పాల్గొన్నారు.

'ఉచిత ఇసుక'కు పటిష్ట చర్యలు

జిల్లాలో ఉచిత ఇసుక విదానం ఖచ్చితంగా అమలు చేయాలని, ఎలాంటి అవకతవకలు జరిగినా నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని సూచించారు. రీచ్‌ల్లో ఇసుక తవ్వకాలకు జెసిబి, ప్రొక్లేన్ వంటి యంత్రాలను ఉపయోగిం చడానికి ఎట్టి పరిస్థితుల్లో వీలులేదని, కేవలం మనుషులతో మాన్యువల్ తవ్వకాలు చేపట్టే విధంగా చూడాలని అన్నారు. ఏఎస్పీ బి. సత్యన్నారాయణ, మచిలీపట్నం, ఉయ్యూరు రెవెన్యూ డివిజన్ల అధికారులు కె. స్వాతి, బిఎస్ హేలా షారోన్, మైన్స్ ఏడి శ్రీనివాసరావు, ఇరిగేషన్ శాఖ ఎస్ఈ గంగయ్య, డిపిఓ జె. అరుణ, డ్వామా పీడి శివప్రసాద్, పాల్గొన్నారు.

ఇసుక ప్రైవేటు ఏజెన్సీలు రద్దు చేయాలి

-11తేదీన ఇసుక విధానంపై రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు

-ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎస్ వెంకటసుబ్బయ్య

విశాలాంధ్ర–విజయవాడ: ఆంధ్రప్రదేశ్‌లో నూతన ఇసుక విధానం ప్రైవేట్ ఏజెన్సీలకు కట్టబెట్టడం అత్యంత దుర్మార్గమని దాన్ని వెంటనే రద్దు చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి, భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు ఎస్.వెంకటసుబ్బయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని విమర్శించారు. స్థానిక బూరాడ సీతారామయ్య భవన్‌లో భవన నిర్మాణ కార్మిక సంఘం పట్టణ విస్తృత సమావేశం జరిగింది. ఈ సమావేశానికి అధ్యక్షులుగా పసుపులేటి కోటేశ్వరరావు వ్యవహరించగా ముఖ్య ఆహ్వానితులుగా హాజరైన వెంకట సుబ్బయ్య మాట్లాడుతూ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఇసుక విధానం ప్రకటిస్తూ మొదట ఉచిత ఇస్తామని చెప్పిందన్నారు. ఇటీవల జరిగిన క్యాబినెట్ సమావేశంలో ఇసుక విధానంపై కొత్త పాలసీ ప్రకటించి ప్రైవేటు ఏజెన్సీలకే ఇసుక ఇచ్చిందన్నారు. ఏజెన్సీలకు ఇసుక ఇస్తే ఖచ్చితంగా డబ్బు వసూలు చేస్తారని తెలిపారు. ప్రభుత్వం సినరేజ్, డీఎంఎస్ ఫీజు, జీఎస్టీ వసూలు చేయం అని చెపుతూనే మరోపక్క ప్రైవేట్ ఏజెన్సీలకు ఇసుక బ్రిడ్జింగ్ చేయడం రాంపుల నిర్వహణ, డంపింగ్ యార్డుల నిర్వహణ బాధ్యతలను ప్రైవేటు ఏజెన్సీలకు అప్పజెప్పాలని నిర్ణయించడం ప్రమాదం అన్నారు. ఈ నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకొని ప్రభుత్వం ద్వారానే రాంపులు డంపింగ్ యార్డులు నిర్వహించాలని ఏఐటీయూసీ భవన నిర్మాణ కార్మిక సంఘం తరుపున డిమాండ్ చేశారు. ముఖ్యంగా ఎడ్లబండ్లు ట్రాక్టర్ల ద్వారా ఇసుక ఎవరైనా ఎక్కడైనా ఎప్పుడైనా తీసుకెళ్లొచ్చని ముఖ్యమంత్రి చాలా గొప్పగా సెలవిస్తున్నారని, నదిలోకి పోవడానికి ప్రైవేటు ఏజెన్సీలు నిర్మించిన రస్తాలో సామాన్య వ్యక్తులను ప్రజలను పోనివ్వగలరా? సామాన్య ప్రజలు సొంత కూలీలను ఏర్పాటు చేసుకుంటే ప్రైవేటు ఏజెన్సీలు ఒప్పుకుంటారా? వీటిపై స్పష్టత ఇవ్వాలన్నారు. ఈ సమస్యలపై నవంబరు 11వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ఆందోళన చేపట్టనున్నట్లు చెప్పారు. దీనికి సహృదయము కలిగిన ప్రజలు గృహ యజమానులు బిల్డర్లు అందరూ మద్దతిచ్చి జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నగర బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ సహాయ కార్యదర్శి చల్లా వెంకటరమణ అలాగే జిల్లా కార్యదర్శి సోన్ రాజు, జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షుడు రామస్వామి, ప్రభుదాసు, జొగుపల్లి శ్రీను, లక్ష్మయ్య మేస్త్రి లో పట్టణ నాయకులు పాల్గొన్నారు.

పేదలకు ఇళ్ల స్థలాలివ్వాలి

ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని, ప్రజలకు ఇచ్చి మాట నిలబెట్టుకోవాలని ఆందోళన చేయాలని నిర్ణయించుకున్నారని అన్నారు. ఒకపక్క అక్క చెల్లెమ్మలకు దీపావళి పండుగ సందర్భంగా మూడు గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నామని చెప్పిన ప్రభుత్వం మరొక పక్క రాష్ట్ర వ్యాప్తంగా కరెంటు ట్రూ ఆఫ్ చార్జీలను 6 వేల కోట్ల రూపాయలు పైబడి పెంచాలని నిర్ణయాన్ని తీసుకోవడాన్ని ఈ చార్జీల పెంపుదలను దీపావళి కానుకగా రాష్ట్ర ప్రజలకు ఇస్తున్నారా అని ఆయన ప్రశ్నించారు. సీపీఐ పల్నాడు జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు మాట్లాడుతూ గత ప్రభుత్వం ప్రజలను వంచిందని అనేక ఆర్థిక నేరాలు చేసిందని ప్రజలపై అనేక అంశాలతో అరాచక పోలీస్ ప్రభుత్వాన్ని నడిపిందని ప్రజలు ఆ ప్రభుత్వాన్ని ఎన్నికలలో చిత్తుచిత్తుగా ఓడించని విషయాన్ని కూటమి ప్రభుత్వం గుర్తెరగాలని ఆయన సున్నితంగా విమర్శించారు. పార్టీ రాష్ట్ర సమితి పిలుపుమేరకు పట్టణ మండల గ్రామీణ శాఖ సమావేశాలు నిర్వహించి ప్రజల సమస్యలపై చర్చించి సమస్యలను పరిష్కరించాలని తీర్మానించామన్నారు. ప్రజా సంఘాల నిర్మాణాన్ని పటిష్టంగా ఏర్పాటు చేయాలని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సీపీఐ ఏరియా కార్యదర్శి చక్రవరం సత్యనారాయణ రాజు, పట్టణ కార్యదర్శి వైదన వెంకట్, ఏఐటీయూసీ సీనియర్ నాయకులు ఉప్పలపాటి రంగయ్య, షేక్ చిన్న జాను సైదా, మధు, ఎస్. దేవి,ఎం మధు, నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

వీధి విక్రయదారుల సమస్యలు పరిష్కరించాలి

(ఏఐటీయూసీ) రాష్ట్ర సమితి ప్రధాన కార్యదర్శి తెడ్డు వెంకటేశ్వరరావు కోరారు. స్థానిక తుమ్మలపల్లి కళాక్షేత్రంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన పీఎం స్వానిధి పథకంపై అవగాహన జరిగిన సదస్సులో ఆయన ఏఐటీయూసీ విజయవాడ నగర సమితి ప్రధాన కార్యదర్శి మూలి సాంబశివరావుతో కలిసి మెప్మా మిషనరీ డైరెక్టర్ తేజ్ భారత్ సమక్షంలో మంత్రికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ వీధి విక్రయదారుల వానలు వరదల వల్ల సమస్తం కోల్పోయారని చెప్పారు. వారికి గుర్తింపు కార్డులు, వెండింగ్ సర్టిఫికెట్లు మంజూరు చేయలేదని తెలిపారు. వీధి విక్రయదారులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతూ మున్సిపల్ కమిషనర్‌కి దరఖాస్తులు పెట్టుకున్నారని చెప్పారు. సుమారు 4వేలకు పైగా దరఖాస్తు ఫెడరేషన్ తరుపున అందించామన్నారు. దీనిపై సానుకూలంగా స్పందించిన మంత్రి నారాయణ వీధి విక్రయదారులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో ఏఐటీయూసీ విజయవాడ నగర సమితి అధ్యక్షుడు కేఆర్ ఆంజనేయులు, ఉపా ధ్యక్షులు సీహెచ్‌ఎల్‌వీ మారుతి రావు, నగర వీధి విక్రయదారుల కార్మిక ఫెడరేషన్ నాయ కులు యక్కలి కృష్ణ, కె భీమేశ్వరరావు ఎస్‌కే.సాబీర్ బాయ్, పిల్లి నాగమల్లేశ్వరి, బొమ్మిశెట్టి జగన్మోహన్‌రావు, కె. రత్నకుమారి, ఎం.రాము, ఎండీ జోష్, పిల్లి నరసింహారెడ్డి, ఎం సునీల్ కుమార్, ప్రవీణ్ నగరవ్యాప్తంగా వీధివిక్రయదారుల నాయకులు పాల్గొన్నారు.

సారాపై సమరం సాగేనా...?

విస్సన్నపేట, రెడ్డిగూడెం, చాట్రాయి మండలాలు అంతర్భాగంగా ఉన్నాయి. సర్కిల్ పరిధిలోని వేమిరెడ్డిపల్లి తండా, చంద్రుపట్ల తండా, తాతకుంట్ల తండా (విస్సన్నపేట), పోతనపల్లి (చాట్రాయి), అన్నేరావుపేట(రెడ్డిగూడెం) గ్రామాలు ప్రమాదకరమైన ప్రాంతాలుగా అధికారులు నాడు గుర్తించారు. ఆయా ప్రాంతాల్లో నాటు సారా నిరోధానికి వెళ్లిన ఎక్సైజు సిబ్బందిపై నాటుసారా విక్రేతలు ఎదురుదాడికి పాల్పడి, గాయపర్చటం, వాహనాలను దగ్ధం చేయటం, అధికారులకు సమాచారమందించిన స్థానికులపై హత్యాయత్నానికి పాల్పడటం వంటి నేరాలు అధికారులు గుర్తించారు. పమాదకర ప్రాంత సర్కిల్‌గా గుర్తింపు పొందిన విస్సన్నపేట ఎక్సైజు సర్కిల్‌ను స్థానికంగా ఏర్పాటు చేసి, నాటుసారా వ్యాపారులపై కఠినచట్టాల ప్రయోగం ద్వారా ఈ పరిస్థితికి అడ్డుకట్ట వేయాలని ప్రజలు కోరుతున్నారు.

'విశాలాంధ్ర' చందాలు ప్రారంభం

విశాలాంధ్ర–కంకిపాడు: ప్రజా సమస్యల పై నిరంతరం పోరాడే విశాలాంధ్ర దినపత్రిక ప్రతి ఒక్కరికి చేరువ కావాలని సీపీఐ కృష్ణా జిల్లా కార్యదర్శి టి తాతయ్య అన్నారు. బుధవారం కంకిపాడు, ఉయ్యూరులలో విశాలాంధ్ర దినపత్రిక చందాల స్పెషల్ డ్రైవ్‌ను నిర్వహించారు. తొలిరోజు 15 పైగా సంవత్సర చందాలను చేర్పించారు. ఇందులో కంకిపాడు, ఉయ్యూరు విలేకరులు పాల్గొన్నారు.

అరకొరగా వరద సాయం... అపారంగా విద్యుత్ భారం

విశాలాంధ్ర–విజయవాడ: అతివృష్టి, అనావృష్టితో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతుంటే వారి సమస్యలను పరిష్కరించటంలో కూటమి ప్రభుత్వం విఫలం అయిందని, అరకొరగా వదర సాయం చేసి అపారంగా విద్యుత్ చార్జీలు వసూలు చేయటానికి రంగం సిద్ధం చేసిందని విజయవాడ ఆటోవర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షుడు దోనేపూడి శంకర్ విమర్శించారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం ఆటోస్టాండ్ కార్మికుల సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. స్టాండ్ ప్రధాన కార్యదర్శి పత్తికాయల శివ అధ్యక్షతన స్థానిక దాసరి భవన్‌లో ఈ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ ఆటో కార్మికులకు వరద సాయం పెంచాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామృష్ణ సారథ్యంలో సీపీఐ బృందం ముఖ్యమంత్రి చంద్రబాబుని కలిసి విజ్ఞప్తి చేశామని, ఈ అంశంపై ముఖ్యమంత్రి ఇంత వరకు నిర్ణయం తీసుకోలేదన్నారు. బుడమేరు, కృష్ణానది వరదలతో నగరంలో 3వేల ఆటోలు ముంపుబారిన పడ్డాయని తెలిపారు. బీఎఎస్ ఆటోలు ఎందుకూ పనికి రాకుండా పోయాయన్నారు. జీవనాధారంగా ఉన్న ఆటోలు పని చేయకపోవటంతో కార్మికులు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఆటో కార్మికులకు వరద సాయం పెంచాలని డిమాండ్ చేశారు. విద్యుత్ చార్జీలు పెంచటాన్ని తీవ్రంగా నిరసించారు. యూనియన్ నగర ప్రధాన కార్యదర్శి గూడెల జనార్ధన్ మాట్లాడుతూ ఆటో కార్మికుల సంక్షేమ బోర్డు కోసం కార్మికులు పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఆటో కార్మికుల సంక్షేమం కోసం భవిష్యత్‌లో చేపట్టబోయే ఉద్యమాల్లో భాగస్వామ్యం కావాలని కోరారు. ఈ సందర్భంగా 17 మంది సభ్యులతో అంబేద్కర్ విగ్రహం ఆటోస్టాండ్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కమిటీ అధ్యక్షుడుగా గుడ్ల గోపి, కార్యదర్శిగా పత్తికాయల శివ, కార్యనిర్వాహక కార్యదర్శిగా గూడెల జనార్ధన్ ఉన్నారు.

లక్ష్యాలు సాధించాలి : కలెక్టర్ బాలాజీ

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత జిల్లాలో వివిద ప్రభుత్వ శాఖల్లో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలుకు 100 రోజుల ప్రణాళిక రూపొందించి అమలు చేయడంలో నిర్దేశించిన లక్ష్యాల సాధనకు, సాధించిన ప్రగతిపై జిల్లా కలెక్టర్ డీకే. బాలాజీ వివిధ శాఖల అధికారులతో బుధవారం కలెక్టరేట్లో సమావేశం నిర్వహించారు. వివిధ శాఖల్లో అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి వంద రోజుల ప్రణాళిక లక్ష్యాలు సాధించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. చెత్త నుండి సంపద కేంద్రాలు పటిష్టవంతంగా అమలులోకి తేవడానికి అప్రోచ్ రోడ్లు, వాటర్, విద్యుత్ సరఫరా వంటి సౌకర్యాలు, చిన్న చిన్న రిపేర్లు వెంటనే పూర్తి చేయాలన్నారు. జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ మాట్లాడుతూ వివిధ ప్రభుత్వ పథకాల ప్రారంభోత్సవాలు సందర్భంగా ఏర్పాటు చేసే శిలాఫలకాల్లో ప్రోటోకాల్ అమలు చేయాలన్నారు. అనంతరం కలెక్టర్ వరదలకు సంబంధించి పంట నష్టాలపై కమీక్షిస్తూ జిల్లాలో పంట నష్టపోయిన రైతులకు పరిహారం అందించే విషయంలో జిల్లాలో మొదటి విడతగా 37,765 మంది రైతులకు రూ. 56.70 కోట్లు ఇన్పుట్ సబ్సిడీ, రెండో విడుతలో 2,294 మంది రైతులకు 3.21 కోట్ల రూపాయల ఇన్పుట్ సబ్సిడీ విడుదల చేసినట్లు తెలిపారు. ఈ సమావేశంలో బందరు, ఉయ్యూరు, గుడివాడ ఆర్డీఓలు కె. స్వాతి, షారోన్, బాలసుబ్రహ్మణ్యం, డిఎస్ఓ వి. పార్వతి, డిపిఓ జె. అరుణ, డ్వామా పిడి శివ ప్రసాద్, జిల్లా వ్యవసాయ అధికారి ఎన్. పద్మావతి, జెడ్పీ సీఈఓ కన్నమనాయుడు, ఐసిడిఎస్‌పిడి ఎస్. సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

ఎలక్ట్రిక్ వాహనాలుగా డీజిల్ ఆటోలు

డీజిల్ ఆటోలను ఎలక్ట్రిక్ వాహనాలుగా కన్వర్ట్ చేయడానికి అయ్యే ఖర్చు, ప్రయోజనాలు తదితర అంశాలపై ప్రయోజనాలను చెన్నై నుండి వచ్చిన కంపెనీ ప్రతినిధులు బుధవారం కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ డీకె. బాలాజీ, జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ సమక్షంలో వారి ఆటోల పనితీరును ప్రదర్శించి రవాణా అధికారులకు వివరించారు. డీజిల్ ఆటోలను ఎలక్ట్రిక్ వాహనాలుగా మార్చుకునే విధానంలో లోతుగా అధ్యయనం చేసి ఆటో వాలాలకు ఎంతవరకు ప్రయోజనం కలుగుతుంది పరిశీలించి సమగ్ర నివేదికను సమర్పించాలని జిల్లా కలెక్టర్ రవాణా శాఖ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా అధికారి జి. మనీషా, మోటర్ వాహన ఇన్స్పెక్టర్ టివిఎన్. సుబ్బారావు, సిద్దిక్, బి ఎస్ ఎస్ నాయక్, సోనీ ప్రియా మరియు కంపెనీ ప్రతినిదులు పాల్గొన్నారు.

బాణసంచా స్టాల్‌ను పరిశీలించిన ఏసీపీ

విశాలాంధ్ర-కంచికచర్ల: కంచికచర్ల పట్టణంలో ఏర్పాటు చేసిన బాణాసంచా స్టాల్ ను ఎసిపి రవికిరణ్ బుధవారం నాడు పరిశీలించారు. షాపు నిర్వాహకుల తో మాట్లాడుతూ నిబంధనలు కచ్చితంగా పాటించాలని, షాపుల వద్ద అగ్ని ప్రమాదాలు జరుగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని అన్నారు. ఎలాంటి ప్రమాదాలు జరుగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రతి షాపు వద్ద ఫైర్ మిషన్, వాటరుతో డ్రామ్,ఇసుక తప్పని సరిగా ఉండాలని, తగిన జాగ్రత్తలు తీసుకుంటూ అమ్మకాలు జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ బోనగిరి రాజు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

మద్యం తాగి వాహనాలు నడిపితే చర్యలు

విశాలాంధ్ర-కంచికచర్ల: మద్యం సేవించి వాహనం నడపడంతో రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని మీ కుటుంబంతో పాటు మరొక కుటుంబం కూడా రోడ్డున పడే అవకాశం ఉందన్న విషయం మరువద్దని ఎస్సై బి రాజు తెలిపారు. పట్టణంలో డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించామని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు తప్పవని ప్రతి వాహనదారుడు వాహనానికి సంబంధించిన పత్రాలు, లైసెన్స్ కలిగి ఉండాలని రోడ్డు ప్రమాదాలు ఎక్కువ గా జరిగేది మద్యం సేవించి వాహనా లు నడపడం వల్లేనని వివరించారు.

అనుమతులు లేకుండా విక్రయిస్తే చర్యలు

విశాలాంధ్ర-ఘంటసాల : దీపావళి పండుగ సందర్భంగా మందు గుండు సామాగ్రి అనుమతులు లేకుండా విక్రయిస్తే కటిన చర్యలు తప్పవని ఎస్ఐ ప్రతాపరెడ్డి హెచ్చరించారు. ఆయన మాట్లాడుతూ విక్రయించేటప్పుడు నియమ నిబంధనలు పాటించాలన్నారు. ఘంటసాల మండలంలో టపాకాయలు మందు గుండి సామాగ్రి విక్రయించడానికి ఘంటసాల లో రెండు షాపులు, దాలిపర్రు లో ఒక షాపు, శ్రీకాకుళంలో ఒక షాపు నకు అనుమతి ఉన్నట్లు తెలిపారు. మందు గుండు సామాగ్రి షాపుల వద్ద విధిగా ఇసుక, నీళ్లు విధిగా దగ్గర ఉంచాలని ఎస్సై ప్రతాప్ రెడ్డి పేర్కొన్నారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతి

విశాలాంధ్ర-కంచికచర్ల: విజయవాడ నుండి నందిగామ వైపు వస్తున్న బైకు పరిటాల అండర్ పాస్ దగ్గర స్కిడ్ లై ఒక వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. ఎవరికైనా తెలిస్తే కంచికచర్ల పోలీసులను సంప్రదించాలని కోరారు.

భూసార పరీక్షల పై అవగాహన

విశాలాంధ్ర-ఘంటసాల: ఆచార్య ఎన్ జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలోని కృషి విజ్ఞాన కేంద్రం, ఘంటసాల నందు సమగ్ర పోషక యాజమాన్యం పై సహకార సంఘ ప్రతినిధులకు సర్టిఫికెట్ కోర్సులో భాగంగా ఎనిమిదవ రోజున నిర్దేశించిన పాఠ్య ప్రణాళికలో సగభాగాన్ని విజయవంతంగా పూర్తి చేశారని కేవికే సమన్వయ కర్త డా. డి. సుధా రాణి తెలిపారు. ఈ ప్రణాళిక లో భాగంగా బుధవారం 30 మంది అభ్యర్థులకు మిడ్ టర్మ్ పరీక్షను కేవికే ప్రాంగణంలో సమన్వయ కర్త ఆధ్వర్యం లో కోర్సు ఇన్చార్జి సస్యరక్షణ శాస్త్రవేత్త డా. రేవతి నిర్వహించారు.

సమన్వయమే ఉద్యోగి లక్షణం

విశాలాంధ్ర-పమిడిముక్కల: ప్రతి అధికారి సిబ్బంది ని సమన్వయం చేసుకుంటూ సమస్యలు పరిష్కరిస్తేనే గుర్తింపు వస్తుందని ఎమ్మెల్యే వర్ల కుమార రాజా అన్నారు. బుధవారం కపిలేశ్వరపురం కళ్యాణ మంటపంలో ఎంపిడిఓ విఠల్‌పాల్ పదవీవిరమణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వర్ల మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది విఠల్ పాల్ దంపతులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉద్యోగులు ఉద్యోగుల నాయకులు ప్రజాప్రతినిధులు ఆయనను ఘనంగా సన్మానించారు.

రసాభాసగా పెడన మున్సిపల్ కౌన్సిల్

విశాలాంధ్ర-పెడన: పెడన మున్సిపాలిటీలో ఏసీ మిషన్ ట్యాంకర్ అదృశ్యంపై కౌన్సిల్ సాధారణ సమావేశంలో సభ్యులు తీవ్ర ఆగ్రహావేశాలు వ్యక్తం చేశారు. ఆ రెండు అదృశ్యం కావడంపై సభ్యులు అధికారులను గట్టిగా నిలదీశారు వీటి అదృశ్యంపై కమిషనర్ గోపాలరావు ఇచ్చిన సమాధానంతో సంతృప్తి చెందని సభ్యులు ఆయనపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ అంశంపై 9వ వార్డ్ కౌన్సిలర్ గరిక ముక్కు చంద్రబాబు మాట్లాడుతూ ఏసి మిషన్ ట్యాంకర్ అపహరణకు గురి అయినప్పటికీ పట్టించుకోకుండా అధికారులు బాధ్యతారహితంగా వ్యవహరించారని ఆయన ఆరోపించారు .ఆ రెండు ఏమైనా యో తెలపాలని అధికారులను నిలదీశారు. ఏసీ మిషన్ ఇప్పుడే కార్యాలయానికి వచ్చినట్లు కమిషనర్ బదులిచ్చారు. ఏసీ మిషన్‌ను ఎవరు తెచ్చి ఇచ్చారు ఎక్కడి నుంచి తెచ్చా రో ఇన్నాళ్లు ఎక్కడుందో తెలపాలని చంద్రబాబు కమిషనరును ప్రశ్నించారు. ఆ వివరాలను తర్వాత చెబుతానని కమిషనర్ ఇప్పుడే చెప్పాలని చంద్రబాబు పట్టుబట్టారు. అదృశ్యం కావడంతో కౌన్సిల్‌కు చెడ్డ పేరు వచ్చిందని వాపోయారు. ఏళ్ల తరబడి కనిపించకుండా పోయిన ట్యాంకర్ సంగతేంటని ప్రశ్నించారు. ట్యాంకర్ గుడివాడ మెకానిక్ కంపెనీలో ఉందని రిపేరు నిమిత్తం కంపెనీ వారు తొలుత 40 వేలు అడిగారని ఆ డబ్బు చెల్లించనందున ఆ ట్యాంకర్ అక్కడే ఉండిపోయిందని కమిషనర్ పేర్కొన్నారు. ఆస్తుల సర్వేకు 3000 సర్వేకు సంబంధించి ధ్రువీకరణ సర్టిఫికెట్ జారీకి 1500 ఫీజు నిర్ణయించడం పట్ల కౌన్సిలర్ చంద్రబాబు అసంతృప్తి వ్యక్తం చేశారు ఫీజులు తగ్గించాలని ఆయన కోరారు. ప్రభుత్వం నిర్ణయించిన ఈ ఫీజులను తగ్గించడం కుదరదని టిపిఓ విజయ్ కుమారి స్పష్టం చేశారు. చైర్పర్సన్ కటకం నాగ కుమారి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో అజెండాలోని 17 అంశాలను సమావేశం ఏకగ్రీవంగా ఆమోదించారు. మేనేజర్ మట్ట రాజు శానిటరీ ఇన్స్పెక్టర్ హరి కిషోర్ ఆర్ఐ పామర్తి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

విద్యార్థి దశనుండే ఆటలు అలవాటు చేసుకోవాలి : జడ్పీటీసీ

విశాలాంధ్ర-గన్నవరం : గన్నవరం జడ్పీ బాయ్స్ ప్లేగ్రౌండ్ లో బాల్ బెట్మెంట్ జిల్లా స్థాయి లో జరిగిన పోటీల కార్యక్రమంలో పాల్గొన్న గన్నవరం జడ్పీటీసీ అన్నవరపు ఎలిజబెత్ రాణి మాట్లాడుతూ విద్యార్థి దశనుండే ఆటలు అలవాటు చేసుకోవాలని,ఇది ప్రతి మనిషి ఆరోగ్యానికి చాలా ఉపయోగకరమని ఆమె అన్నారు.అంతేకాదు ప్రతి ఉద్యోగానికి, పోలీస్,మిలాట్రీ, లాంటి ఉద్యోగాలకు కూడా మనకి సహాయ పడతాయి అని ఆమె అన్నారు.శారీరక శ్రమ లేకపోవటం దానికి తోడు మనం తీసుకునే ఆహారంలో ప్రతి దానిలో హానికరమైన కల్తీతో ఉంటుందని దానికి కొంత ఆటలు ఎక్సర్‌సైజ్ లాంటివి చేస్తేనే మనిషి కొంత ఆరోగ్యంగా ఉంటున్నారని అన్నారు. ప్రధానంగా ఈ ఆటలు గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చిన విద్యార్థిని విద్యార్థులు కూడా బాగా రాణిస్తున్నారని. అందులో భాగంగానే పి టీ ఉషసింధు,లాంటి వారుఅనేక మంది జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్నారని ఆమె అన్నారు.ఈ కార్యక్రమం లో మండల వైస్ ఎంపీపీ సుదీర్, గ్రామ సర్పంచ్ నిడమర్తి సౌజన్య,గన్నవరం జడ్పీ బాయ్స్ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయిని ఉమాదేవి ప్రసాద్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

విజయవాడ డివిజన్ రైల్వేస్టేషన్ కన్సల్టేటివ్ కమిటి మెంబర్‌గా యర్రబోతు అర్జున్

విశాలాంధ్ర-గుడివాడ : విజయవాడ డివిజన్ స్టేషన్ కన్సల్టేటివ్ కమిటీ మెంబర్స్‌గా(సలహాదారులు) బిజెపి పట్టణాధ్యక్షుడు యర్రపోతు అర్జున్, వాసుపల్లి రాంప్రసాద్, మామిడాల వెంకట రమణ కుమార్‌లను భారత రైల్వే శాఖ నియమించి నియామకం పత్రాలను అందజేశారు. బుధవారం గుడివాడ రైల్వే స్టేషన్‌లోని రైల్వే మేనేజర్ దేవరకొండ రమేష్ ఈ మేరకు రైల్వే గుర్తింపు కార్డులను అందజేశారు.

విద్యార్థులకు నేత్ర వైద్య పరీక్షలు

విశాలాంధ్ర-గుడ్లవల్లేరు: కౌతవరం జెడ్పీ ఉన్నత పాఠశాల మరియు జూనియర్ కళాశాలలోని 400 మంది విద్యార్థులకు గుడ్లవల్లేరు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నేత్ర వైద్య పరీక్షలు చేశారని గుడ్లవల్లేరు లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు నిమ్మగడ్డ శశికళ తెలిపారు. అలాగే ఈ కంటి పరీక్షల్లో 42 మంది విద్యార్థులకు కళ్లజోళ్ల అవసరం అని వైద్యులు గుర్తించగా వీరందరికీ అవసరమైన కళ్లజోళ్లను గుడ్లవల్లేరు లయన్స్ క్లబ్ ఆర్థిక సాయంతో ఉచితంగా అందజేస్తామని శశికళ తెలిపారు. ఈ కార్యక్రమంలో గుడ్లవల్లేరు లయన్స్ క్లబ్ సభ్యులు, పాఠశాల సిబ్బంది, నేత్ర వైద్య నిపుణులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొనారు.

పెద్దవరం క్రక్స్ బయో టెక్ ఫ్యాక్టరీలో సీఐడీ సోదాలు

విశాలాంధ్ర-నందిగామ: మండలంలోని పెద్దవరం ఈ క్రక్స్ బయోటెక్ ఫ్యాక్టరీ నుండి మద్యం తయారీకి వినియోగించే స్పిరిట్ ని తయారు చేస్తారు. ఈ క్రమంలో బుధవారం ఉదయం నుంచి సి.ఐ.డి సోదాలు కొనసాగుతున్నాయి పలు రికార్డులను పరిశీలిస్తున్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో మద్యం తయారీకి సంబంధించిన ఇలాంటి పరిశ్రమల నుండి అవకతవకలు జరిగాయని పలు ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో ఆకస్మికంగా సి.ఐ.డి సోదాలు జరుగుతున్నాయి.

శ్రీ రామా కోపరేటివ్ బిల్డింగ్ సొసైటీ లిమిటెడ్
(Regd. No. H634)
డోర్.నెం: 48-7-19, ఇ.ఎస్.ఐ. హాస్పిటల్ రోడ్డు, గుణదల, విజయవాడ-4
సొసైటీ మహాజన సభ్యులకు నోటీసు
సొసైటీ మహాజన సభ గురువారం ది.21 నవంబరు, 2024 సాయంత్రం 4.00 గం॥లకు సొసైటీ ఆఫీసులో జరుగుతుంది.
ఎజెండా : 1) బిల్డింగ్ కట్టుబడి అప్పు తీర్చుట గురించి తీర్మానము, 2) సొసైటీ ఆర్థిక స్థితి గురించి చర్చ, 3) ఇతర విషయములు. సభ్యులందరూ సకాలములో రావలసినదిగా నోటీసు
శ్రీ రామా కోపరేటివ్ బిల్డింగ్ సొసైటీ లిమిటెడ్
జె.ప్రభాకరశాస్త్రి, ప్రెసిడెంట్
సెల్ : 98489 57720

కృష్ణా జలాల సరఫరాలో అలసత్వం వద్దు

విశాలాంధ్ర-ఏ కొండూరు : మండలంలో కిడ్నీ ప్రభావిత ప్రాంతాల ప్రజలకు తాగునీటి కోసం సరఫరా చేస్తున్న కృష్ణా జలాల సరఫరాలో అధికారులు అలసత్వం వహించవద్దని నిరంతరాయంగా కృష్ణా జలాలు సరఫరా అయ్యేలా చూడాలని ఎమ్మెల్యే తొలగిపూడి శ్రీనివాసరావు ఆర్డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఆర్డబ్ల్యూఎస్ అధికారులతో కృష్ణా జలాల సరఫరాపై అలానే పైప్ లైన్ పనులు అంశంపై ఆర్డబ్ల్యూఎస్ అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కృష్ణా జలాల సరఫర నిరంతరాయంగా కొనసాగడం లేదని తనకు ఫిర్యాదులు అందుతున్నాయని ఇక మీదట నీటి సరఫరాలో ఎలాంటి సమస్య తలెత్తకుండా తగు చర్యలు తీసుకోవాలని

నేటి సరఫరాల అలసత్యం వహిస్తే సహించేది లేదని ఆయన అన్నారు. శుద్ధి చేసిన కృష్ణా జలాలను మాత్రమే సరఫరా చేయాలని అన్నారు. గ్రామాల్లో కృష్ణా జలాల కొరకు ఏర్పాటుచేసిన ట్యాంకర్లను నిత్యం శుభ్రం చేస్తూ నాణ్యమైన నీటిని అందించేలా చూడాలన్నారు. ఈ సందర్భంగా ఆయన కృష్ణా జలాల సరఫరా విషయంలో మంజూరయ్యే నిధులు ఎంత వస్తున్నాయని ఎన్ని ట్యాంకర్ల ద్వారా నీరు సరఫరా అవుతుందని అనే విషయాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు ఏ కొండూరు మండలంలో రూ 49 కోట్లతో జలజీవన్ మిషన్ పైపులైన్ పనులు వేగవంతంగా జరుగుతున్నాయని ఇక్కడ తాగునీటి సమస్య త్వరలోనే తీరుతుందని చెప్పారు. మండలంలోని అన్ని గ్రామాలకు కృష్ణా జలాలను సరఫరా చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని అధికారులు కూడా పైప్ లైన్ పనులపై పర్యవేక్షణ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ ఎ ఈ లక్ష్మి మండల పరిషత్ సూపర్డెంట్ కమల విష్ణు ఎంఈఓ 2 కేశవరావు వివిధ గ్రామాలకు చెందిన సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్ పాల్గొన్నారు.

ఆక్రమణలపై నివేదిక ఇవ్వండి : డీపీఓ

విశాలాంధ్ర-కూచిపూడి : కూచిపూడి, మువ్వ గ్రామాల పరిధిలో ఆక్రమణలకు గురైన స్థలాలపై విచారణ చేసి వారం రోజుల్లో నివేదిక ఇవ్వాలని ఉయ్యూరు డివిజనల్ పంచాయతీ అధికారి గుడివాడ డిఎల్పిఓ సంపత్‌కుమారికి జిల్లా పంచాయతీ అధికారిణి జె అరుణ ఆదేశాలు జారీచేశారు. స్థానిక తాతినేని వారి చెరువు, స్మశాన వాటిక, పెదపూడి డొంక, కూచిపూడిలో పసుమర్తివారి ధర్మచెరువు చుట్టూ ఆక్రమణలపై విచారణ చేసి నివేదిక ఇవ్వాలని తెలిపారు.

ఉచిత ఇసుక అందుబాటులోకి తేవాలి : కనపర్తి

విశాలాంధ్ర-చల్లపల్లి : పేదలకు, గృహనిర్మాణదారులకు చల్లపల్లి మండలంలో ఉచిత ఇసుకను అందుబాటులోకి తీసుకురావాలని అవనిగడ్డ నియోజకవర్గ టీడీపీ పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావు కోరారు. చల్లపల్లి తహసీల్దార్ డి.వనజాక్షిని బుధవారం కలిసిన ఆయన చల్లపల్లి మండలంలో ఇసుక లభ్యతపై చర్చించారు. వెలివోలులో ఇసుక రీచన్ను ప్రారంభించి ఉచిత ఇసుకను సక్రమంగా ప్రజలకు అందేలా చూడాలన్నారు. గతంలో వెలివోలు పరిధిలో క్వారీ నిర్వహించటంతో ఎంతోమంది కూలీలకు ఉపాధి దొరికిందనీ, ప్రజలకు ఇసుక లోడింగ్, రవాణా ఖర్చులతో తక్కువ ధరకే ఇసుక లభించిన విషయాన్ని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో చల్లపల్లి మండల టీడీపీ అధ్యక్ష కార్యదర్శులు మోర్ల రాంబాబు, యార్లగడ్డ శ్రీనివాసరావు, సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి, ఎంపీపీ కోట విజయ రాధిక, పార్టీనేతలు రావి చిట్టి, పరుచూరి సురేష్, కైతేపల్లి శ్రీనివాసరావు, రాజులపాటి జగదీష్ తదితరులు ఉన్నారు.

విద్యార్థుల నిరసన ప్రదర్శన

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: విద్యార్థులు బుధవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. తమ విద్యాసంస్థల నుంచి ప్రదర్శనగా బయలుదేరి, రెవిన్యూ కార్యాలయానికి చేరుకుని, అక్కడ ఆందోళన చేపట్టారు. ఫీజు రీయంబర్స్‌మెంటు వెంటనే విడుదల చేయాలని, మూతబడిన వసతి గృహాలు వెంటనే తెరవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు సిహెచ్.వెంకటేశ్వరరావు, కుమార్‌నాయక్, స్థానిక నాయకులు వి.నాగరాజు, ఎం.జ్ఞానరత్నం, పెద్దిరాజు తదితరులు పాల్గొన్నారు.

వ్యాసరచన-వ్యక్తిత్వ పోటీలు

విశాలాంధ్ర-బంటుమిల్లి :- ప్రభుత్వ డిగ్రీ కళాశాల బంటుమిల్లిలో ఓ ఎన్ జి సి మరియు పొలిటికల్ సైన్స్ వారి సంయుక్త ఆధ్వర్యంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని విజిలెన్స్ అవేర్నెస్ వీక్ లో భాగంగా విద్యార్థిని విద్యార్థులకు వ్యాసరచన వ్యక్తిత్వ పోటీలు తెలుగు ఇంగ్లీషు భాషలలో బుదవారం నిర్వహించారు. మొదటి, ద్వితీయ, తృతీయ బహుమతులు పొందిన విద్యార్థులు తాహసిన్ సుల్తానా, సంతోష్, హేమ, అరుణ్ కుమార్, అక్షయ, మంజు జాహ్నవి, ఎం శ్రావణి, జీవన్, దీపిక, అంకిత బహుమతులు గెలుపొందారు. ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ జగన్ మోహన్ రావు మాట్లడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ భారత దేశ ఐక్యతకు కృషి చేసిన విధానముల గురించి విద్యార్థిని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఓ ఎన్ జి సి జనరల్ మేనేజర్ ఆర్పి చౌదరి పాల్గొని విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ దేవ జయరాజు, హిమాలిని దేవి, సత్య రాజేష్, జహీదా బేగం, జ్యోష్ణ, సుజాత, చలం ప్రసాద్ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికుల ధర్నా

విశాలాంధ్ర-గన్నవరం : గన్నవరం పంచాయతీ కార్యాలయం వద్ద పారిశుధ్య కార్మికులు ఆందోళన చేపట్టారు. పంచాయతీ కార్మికుడు తుమ్మి ఏసుబాబుపై దాడిచేసిని మహమ్మద్ షబీర్ హుసేన్.ని శిక్షించాలని ఏసుబాబుపై న్యాయం చేసేవరకు విధులు నిర్వహించామని పంచాయతీ కార్యాలయం ఎదుట కార్మికులు ధర్నా నిర్వహించారు.గన్నవరం పంచాయతీ కార్మికుడు ఏసుబాబు గన్నవరం పోలీసు స్టేషన్లో పిర్యాఫు చేసాడు.

పొలాల్లో కొండ చిలువ హల్‌చల్

విశాలాంధ్ర-పెనుగంచిప్రోలు: గ్రామంలో పంట పొలాల్లో కోండచిలవ హల్ చల్ చేసింది. మున్నేరు బ్రిడ్జి పక్కన జాడులో కొండచిలువ ప్రత్యక్షమైంది. స్థానికుల సహాయంతో కర్రలతో కొట్టి కొండ చిలును రైతు హతమార్చాడు.

సమాజంలో మార్పు తెచ్చేది ఉపాధ్యాయ వృత్తే: రావెళ్ల

విశాలాంధ్ర-పెదపారుపూడి : సమాజంలో మార్పు తెచ్చే వృత్తి ఏదైనా ఉందంటే అది ఉపాధ్యాయ వృత్తేనని ఎంఈఓ కొల్లూరు సురేష్, యలమర్రు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విశ్రాంత ప్రధానో పాధ్యాయులు రావెళ్ల వరుణ కుమార్ లు బుధవారం అన్నారు. మండలంలోని దోసపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు చలవాది వెంకటరమణా రావు ఉద్యోగ విరమణ సభ ఆ పాఠశాల ప్రాంగణంలో జరిగింది. ఈ సందర్భంగా రావెళ్ల మాట్లాడుతూ దేశ విదేశాలలో ఉద్యోగాలు చేస్తున్నారన్న, ఉన్నత చదువులు చదివి ఎంతో స్థితిలో ఉన్నా, ఉపాధ్యాయుడు విద్యార్థులకు బోధించిన విధానమే మూల సూత్రం అని ఆయన తన ప్రసంగంలో ఉద్బోధించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ 1 బొడ్డు శ్రీనివాస్, వెంట్రప్రగడ హెచ్‌ఎం కిషోర్ బాబు, పెదపారుపూడి హెచ్‌ఎం భవాని, వానపాముల హెచ్‌ఎం రాఘవేంద్రరావు, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఇసుక కృత్రిమ కొరత సృష్టిస్తే చర్యలు

విశాలాంధ్ర-పెనుగంచిప్రోలు : ఇసుక కృత్రిమ కొరత సృష్టిస్తే చర్యలు ఉంటాయని ఎస్ఐ అర్జున్ తోటచర్ల హెచ్చరించారు. సుబ్బాయిగూడెంలో ఇసుక ర్యాంపును ఆయన పరిశీలించారు.

మండల వీఆర్‌ఏల సంఘ ఎన్నిక ఏకగ్రీవం

విశాలాంధ్ర-పెదపారుపూడి : మండల వీఆర్‌ఏల సంఘం ఎన్నిక ఏకగ్రీవంగా ముగిసిందని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు జువ్వనపూడి నాగేశ్వరరావు బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీఆర్‌ఏల సంఘ మండలశాఖ అధ్యక్షుడు పెదపూడి తారా ప్రేమ కుమార్, ఉపాధ్యక్షుడు తుమ్మపూడి జగజీవన్ రావు, జనరల్ సెక్రెటరీ ఎడవల్లి నాగ కరిముల్లా, ట్రెజరర్ పుసులూరి సుక్కమ్మ, కార్యవర్గ సభ్యులు వీర్ల శ్రీనివాసరావు, జి రాధాకుమారి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు నాగేశ్వరరావు తెలిపారు.

పట్టభద్రుల ఎన్నికల్లో పాల్గొనండి

విశాలాంధ్ర-మచిలీపట్నం : మండల పరిధి కానూరు గ్రామ పంచాయితీ లో కృష్ణ జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు, మాజీ మార్కెట్ యార్డ్ ఛైర్మెన్ గోపు సత్యనారాయణ కానూరు గ్రామపంచాయితీలో ఉన్న 50 మంది పట్టభద్రుల యొక్క వారి ఇంటికి వెళ్లి పట్టభద్రుల ఓటుని నమోదు బుధవారం చేశారు. 2021 జూన్ నాటికి డిగ్రీ ఉత్తీర్ణులై వారందరూ ఎమ్మెల్సీ ఓటు నమోదు చేసుకోవడానికి అర్హులు అన్నారు. ఓటు నమోదు ప్రక్రియ నవంబర్ 6 వ తారీకు కొనసాగుతుందని చెప్పారు. ఎప్పటికప్పుడు కొత్త జాబితాతోనే ఎమ్మెల్సీ ఎన్నికలను నిర్వహిస్తారని ఆయన తెలిపారు.

యద్దనపూడిలో రిసర్వే దరఖాస్తులు

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ మండలం యద్దనపూడి గ్రామంలో బుధవారం సర్పంచి వాకా బాలకృష్ణ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ ఏ కిషోర్, పెదపూడి సచివాలయ వీఆర్వో కె.వి రాజేంద్రప్రసాద్, సర్వేయర్ సిహెచ్ దీప్తి, పంచాయతీ కార్యదర్శి లోయనాగ కళావతి పాల్గొన్నారు. దీనిలో అభ్యంతరాలపై రెండు దరఖాస్తులు వచ్చినట్లు మండల సర్వేయర్ కిషోర్.తెలిపారు.

కంచికచర్లలో భారీ వర్షం

విశాలాంధ్ర-కంచికచర్ల: కంచికచర్ల పట్టణ పరిధిలో బుధవారం సాయంత్రం ఒక్కసారిగా వాతావరణం చల్లబడి భారీ వర్షం కురిసింది. ఉదయం నుంచి ఎండ వేడి మీతో ఇబ్బంది పడ్డ స్థానిక ప్రజలు ఒక్కసారిగా కురుస్తున్న అకాల వర్షంతో సేద తీరారు.మరోవైపు బాణాసంచా స్టాల్స్ ఏర్పాటుచేసిన యజమాను లు మాత్రం తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.వర్షం కురవటం వల్ల మందు గుండు సామాను తడిస్తే అపార నష్టం వాటిల్లే ప్రమాదం ఉందన్నారు. కురుస్తున్న అకాల వర్షంతో జనజీవనం అస్తవ్యస్తంగా మారింది. లోతట్టు ప్రాంతాల్లోకి భారీగా వర్షపు నీరు వచ్చిచేరింది.

పంటకాల్వలో పూడికతీత

విశాలాంధ్ర-బంటుమిల్లి :- ఎవరువస్తారని ఏదో చేస్తారని ఎదురుచూసి మోసపోకుమా అంటు ఎంపీపీ వెలివెల తారా శశి జ్యోష్నకృష్ణ (చినబాబు) ప్రోద్భలంతో రైతులు కలసి కట్టుగా శ్రమదానం చేస్తూ పంటకాలువలో పేరుకు పోయిన తూడుకాడను బుధవారం తొలగించారు. రైతులతో కలసి ఎంపీపీ మాట్లాడుతూ పంటకాల్వలో గడ్డి, తుడుకాడలతో నిండిపోవడంతో పొలాలకు సాగునీరు అందక ఇబ్బందులు ఎదురుకొంటున్నారన్నారు. కాల్వలు బాగుచేయించామని ఎన్నోసార్లు నీటిపారుదలశాఖ అధికారుల దృష్టికి తీసుకువెళ్ళినప్పటికీ నేటికి ఎక్కడవేసిన గొంగళి అక్కడే ఉన్న చందన పని మాత్రం మొదలుపెట్టలేదన్నారు. కాలువలు బాగుచేయించాడానికి ప్రభుత్వం నిదులు కేటాయించలేదని అధికారులు చేతులు దులుపుకుంటున్నారన్నారు. వరి పొలాలు పొట్టదశలో చిరు కంకు దశలో ఉండటంవల్ల పంటలకు సాగునీరు అవసరం విష యాన్ని దృష్టిలో ఉంచుకొని ఇక చెసేది ఏమిలేక సాతు లూరు, చినతుమ్మిడి గ్రామాలలోని రైతులందరు కలిసి శ్రమదానం చేస్తూ పంట కాలువలను బాగుచేసుకుంటున్నారని అన్నారు.

నెహ్రూనికేతన్‌లో దీపావళి సంబరాలు

విశాలాంధ్ర-తెనాలి : చెడుపై మంచి సాధిం చిన విజయాన్ని బాల బాలికలకు తెలియ జేస్తూ బుధవారం సాయంత్రం పట్టణానికి చెందిన నెహ్రూనికేతన్ పాఠ శాలకు చెందిన అన్ని శాఖల్లో ముందస్తు దీపావళి వేడుకలను ఘనంగా జరిపారు. నెహ్రూనికేతన్ మేనేజింగ్ డైరెక్టర్ మురళీకాంత్ దాసరి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీమతి గీతాకాంత్ పర్యవేక్షణలో జరిగిన ఈ వేడుకల్లో భాగంగా పాఠశాల ఆవరణను మామిడాకులు, వివిధ రకాల పూలతో అందంగా అలం కరించారు. బాలబాలికలు కాకరపువ్వొతులు, చిచ్చు బుడ్లు కాల్చి కేరింతలు కొట్టారు. మురళీకాంత్ దాసరి మాట్లాడుతూ దీపావళి పండుగ విశిష్టతను ప్రతి ఒక్కరూ తెలు సుకోవాలని కోరారు. పర్యావరణ కాలుష్యం, శబ్దకాలుష్యం లేకుండా దీపావళి ఆనందంగా చేసుకో వాలని, దీపావళి రోజున పర్యావరణహితాన్ని కోరు కుంటూ ప్రతి ఒక్కరూ ఒక మొక్కను నాటాలని సూచిం చారు. ఎప్ప టికైనా చెడుపై మంచి విజయం సాధిస్తుం దని, అంతిమ విజయం ధర్మానిదే కాబట్టి బాల్యం నుంచి సన్మార్గంలో నడుస్తే ఉన్నత శిఖరాలను సునాయా సంగా అధిరోహిం చవచ్చని ఆయన హితవు పలికారు. కార్యక్రమంలో బాలబాలికలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ బిల్లులు చెల్లించవచ్చు

విశాలాంధ్ర-దాచేపల్లి : గురువారం దీపావళి పండగ అయినప్పటికీ నెలాఖరు కావడంతో విద్యుత్ బిల్లులు చెల్లించే అవకాశం కల్పించినట్లు స్థానిక జేఏఓ ఆశీర్వాదం ఒక ప్రకటనలో తెలిపారు. నారాయణపురంలోని కార్యాలయంలో ఉన్న కౌంటర్‌లో చెల్లించాలని ఆయన వినియోగదారులను కోరారు.

స్వచ్ఛత పాటిద్దాం.. ఆరోగ్యాన్ని కాపాడుకుందాం : డా. రమణ

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: స్వచ్ఛత పాటిద్దాం ఆరోగ్యాలు కాపాడుకుందాం అని గుంటూరు జిల్లా గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ సూపరింటెండెంట్ డా.ఎస్ ఎస్‌వీ రమణ అన్నారు. భారత ప్రభుత్వం, కేంద్ర యువజన వ్యవహారాలు మరియు క్రీడా మంత్రిత్వ శాఖ, నెహ్రూ యువకేంద్ర (మై భారత్) గుంటూరు అద్వర్యంలో ఈ దీపావళి మై భారత్ కోసం అన్న కార్యక్రమంలో భాగంగా బుధవారం హాస్పిటల్‌లో స్వచ్ఛతా కార్యక్రమం చేపట్టారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న డా.రమణ మాట్లాడుతూ పరిసరాలు స్వచ్ఛత ఉంటే ఆరోగ్యంగా ఉంటామని, గవర్న

మెంట్ హాస్పిటల్ నందు నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో 100 మంది వలంటీర్లతో ఈ కార్యక్రమాన్ని నిర్వ హించటం సంతోషాన్ని ఇచ్చిందని అన్నారు. గుంటూరు నెహ్రూ యువ కేంద్ర జిల్లా యువ అధికారి కిర ణ్మయి దేవిరెడ్డి మాట్లాడుతూ యువత అన్ని రకాలుగా ఎదుగుదలకు అవకాశాలు కల్పించేందుకు ఏర్పాటు చేసిన మై భారత్ పోర్టల్ ఏర్పాటు చేసి ఏడాదైన సందర్భంగా గత మూడు రోజులుగా దీవాలి విత్ మై భారత్ అనే కార్యక్రమం గుంటూరులో మార్కెట్, గవర్నమెంట్ హాస్పిటల్ వంటి ప్రదేశా లలో స్వచ్ఛత కార్యక్రమాలు నిర్వహి చామని అన్నారు. ఈ సందర్భంగా గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ పరిస రాలలో పెద్ద ఎత్తున స్వచ్ఛత కార్యక్ర మాన్ని, స్వచ్ఛత నినాదాలతో రాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జ ఎన్ఎస్ఎస్ డిస్ట్రిక్ట్ ప్రోగ్రాము ఆఫీసర్ వి.సుధీర్ కుమార్, ఎన్.రమేష్ ప్రోగ్రాం ఆఫీసర్ యూనివర్సల్ కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ, జీజీహెచ్ సిబ్బంది పాల్గొన్నారు.

ఈవీఎంల కుట్రలను నిగ్గు తేల్చాలి: బోరుగరత్నం

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : గత పదేళ్లుగా బీజేపీ ప్రధాన భాగస్వామిగా ఉన్న ఎన్డీయే ప్రభుత్వం ఈవీఎంలను అడ్డం పెట్టుకొని గెలవడంతో పాటు ఇటీవల ఎన్డీయే ప్రభుత్వం పోటీ చేసిన ఒరిస్సా, బీహార్, ఛతీస్‌ఘడ్, ఆంధ్రప్రదేశ్, హర్యానా రాష్ట్రాలలో గెలవడంపై కుట్రలో ప్రధాన భాగస్వామి అయినా ఎలక్షన్ కమిషన్ కూడా నిస్సిగ్గుగా ప్రభుత్వానికి మద్దతు పలకటం సిగ్గుచేటని భారతీయ పార్టీల మూడవ కూటమి రాష్ట్ర అధ్యక్షులు ఇంజనీర్ బోరుగరత్నం విమర్శిం చారు. స్థానిక లాడ్జిసెంటర్ వద్ద గల అంబేద్కర్ విగ్రహం వద్ద భారతీయ పార్టీల మూడవ కూటమి ఆధ్వర్యంలో భారత బంద్‌లో భాగంగా వివిధ ప్రజా సంఘాల నాయకుల ఆధ్వ ర్యంలో ఈవీఎంల వ్యతిరేకంగా ధర్నాను నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంజనీర్ రత్నం మాట్లాడుతూ ఎలక్షన్ కమిషన్ సేకరించిన 60 లక్షల ఈవీఎంలలో కేవలం 40 లక్షలు మాత్రమే ఆయా సందర్భాలలో వాడుతున్నారని, మిగిలిన

20 లక్షల ఈవీఎంలు ఎక్కడ ఎలా ఉన్నాయి అన్నదానికి ఎలక్షన్ కమి షన్ నుంచి సమాధానం రావట్లేదని విమర్శిం చారు. భీమ్‌సేనా సేవా దళ్ రాష్ట్ర అధ్యక్షులు నల్లపు నీలాంబరం మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఇటీవల జరిగిన ఎన్నికలు ఈవీఎంల మాయా జాలంతోనే టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీలు గెలి చాయన్నది జగమెరిగిన సత్యమన్నారు. భీమ్ భారత్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పాగళ్ల ప్రకాష్ మాట్లాడుతూ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని బలహీనపరచే కుట్రలను సాగనివ్వమని హెచ్చరించారు. కార్యక్రమంలో దొడ్డా రవీంద్ర, జయ కుమా ర్, సాధు మాల్యాద్రి, తాటికొండ నరసింహారావు, కృష్ణవేణి, రంగమ్మ, శ్రీవాణి, నాగమణి, తదితరులు పాల్గొన్నారు.

మరమ్మతు పనులు ప్రారంభం

విశాలాంధ్ర-తాడికొండ : అధ్వాన స్థితిలో ఉన్న ఆర్ అండ్ బి రహదారులకు ఎట్టకేలకు మోక్షం లభించింది. రహదారులను మనుగడలోకి తెచ్చేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు ముందుకొచ్చారు. తాడికొండ అడ్డ రోడ్డు-పొన్నెకల్లు గ్రామాల మధ్య ఉన్న ప్రధాన రహదారి అలాగే పొన్నెకల్లు-దామరపల్లి గ్రామాల మధ్య ఉన్న రహదారి తాడికొండ-కంతేరు గ్రామాల మధ్య ఉన్న ప్రధాన రహదారికి మోక్షం లభించింది. రహదారులు గుంతల మయంగా మారి నిత్యం ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. నిధుల కొరతతో నేటి వరకు రహదారులకు మోక్షం లభించలేదు. అయితే ప్రజల నుంచి స్థానిక శాసనసభ్యులకు ఫిర్యాదులు వెళ్లటంతో శాసనసభ్యులు తెనాలి శ్రావణ్ కుమార్ స్పందించారు. ప్రస్తుతం ప్యాచ్ వర్క్‌ల పనులను పూర్తిచేయాలని ఆదేశించడంతో బుధవారం అధికారులు పనులు ప్రారంభించారు. జేసీబీ సహాయంతో గుంతలను సరి చేస్తున్నారు. పనులు కొనసాగుతున్నాయి.

పత్తి రైతుల ఆందోళన

విశాలాంధ్ర-తాడికొండ : వాయుగుండం ప్రభావంతో పత్తి రైతులు ఆందోళన చెందుతున్నారు. గడిచిన రెండు రోజులుగా ఆకాశం మేఘావృతమై ఉంది. చిరుజల్లులు కురుస్తున్నాయి. ఈ ఏడాది మండలంలో 7421 ఎకరా లలో రైతులు పత్తి సాగు చేస్తున్నారు. ఇప్పటికే రెండు పర్యాయాలు వర్షం దాటికి పత్తి పంట దెబ్బతింది. మరోసారి వర్షం రావడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. వర్షాభావ ప్రభావంతో దిగుబడి సైతం గణనీయంగా తగ్గింది. గుడ్డి పత్తి నాణ్యత పేరుతో ప్రైవేట్ వ్యాపారులు తక్కువ ధరకు పత్తిని కొనుగోలు చేస్తున్నారు. పెట్టిన పెట్టుబడులు సైతం వచ్చే పరిస్థితి లేదని రైతులు ఆందోళన చెందుతున్నారు.

ప్రజలకు తహశీల్దార్ శుభాకాంక్షలు

విశాలాంధ్ర-దుర్గి : మండల ప్రజలకు తహశీల్దార్ ఐ.ఫణీంద్ర కుమార్ దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. చీకట్లను పారద్రోలి వెలుగులు నింపే ఈ దీపావళి ప్రజల జీవితాల్లో కూడా వెలుగులు నింపాలని మనస్ఫూర్తిగా భగవంతుని వేడుకుంటున్నట్లు చెప్పారు. టపాసులు కాల్చేటప్పుడు జాగ్రత్తలు పాటించి, ఘనంగా జరుపుకోవాలని బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

మృదు మధుర రాగాల శిల్పులు

మోహన్‌దాస్, తాతినేని చలపతిరావు, బి.గోపాలం, ఆచార్యశ్రీ

విశాలాంధ్ర-తెనాలి : వైజ్ఞానిక రంగం వినోదానికి కాదు విజ్ఞానానికి ప్రజా చైతన్యం కోసం అని చాటి చెప్పిన మృదు మధుర రాగాల శిల్పులు మోహన్‌దాస్, తాతినేని చలపతిరావు, బి.గోపాలం, ఆచార్యశ్రీ, జయదేవ్‌లు అని సంగీతదర్శకులు ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి గుంటూరు జిల్లా అధ్యక్షుడు బొల్లిముంత కృష్ణ వారికి నివాళు లర్పించారు. తెనాలి, గాంధీనగర్ ఇస్మఫ్ సమావేశ హాలులో బుధవారం జరిగిన సంగీతదర్శకుల సంస్మరణ సభలో ఆయన మాట్లాడారు. సభకు ప్రజానాట్యమండలి జిల్లా నాయకులు దేవరపల్లి నీలాంబ్రం అధ్యక్షత వహించారు. కృష్ణ మాట్లా డుతూ అలనాటి కమ్యూనిస్టు పార్టీ సాంస్కృతిక సంస్థ ప్రజానాట్యమండలిలో చేరి వారు వాడవాడల పార్టీ కార్యక్రమాల్లో నాటక, నాటిక, జానపద కళారూపాలు ప్రదర్శించారన్నారు. ప్రజల్లో మార్పు తెచ్చే ప్రయత్నాలు చేసి సఫలీకృతమయ్యారని చెప్పా రు. వారు జానపద బాణీలతో ప్రజా హృదయాలను చూరగొన్నారని అన్నారు. అపనింద, మా భూమి, పరివర్తన, భయం, అంత్యార్పణ, నాటకాలు విస్తృ తంగా ప్రదర్శించారన్నారు. కమ్యూనిస్టు పార్టీ పేద ప్రజలకు చేస్తున్న కృషిని తెలియజేసి పార్టీ బలో పేతానికి కృషిచేశారన్నారు. అది ఉద్యమం లాగా సాగి స్వర్ణయుగాన్ని సృష్టించిందన్నారు. కమ్యూనిస్టు పార్టీ నిషేధకాలంలో భుక్తికోసం చెన్నై చేరి అక్కడా ప్రజానాట్యమండలి కార్యకలాపాలు తుది శ్వాస వరకు నిర్వహించారని చెప్పారు. నిషేధానంతరం కమ్యూనిస్టు పార్టీ ఎన్నికల ప్రచారం నిర్వహిం చారని వారికి జోహార్లర్పించారు. ఎస్‌సిసి ఆఫీసర్, గాయకుడు, నటుడు బెల్లంకొండ వెంకట్ మోహ న్‌దాస్ గురించి మాట్లాడుతూ పార్టీలో ప్రధమ పాత్ర వహిస్తూ పాటలను స్వరపరచి ఆంధ్రప్రదే శ్‌లో అనేక దళాలను తయారు చేశారన్నారు.

డా.గరికపాటి రాజారావు ఆధ్వర్యంలో నాటకాలకు సంగీతం సమకూర్చేవారని, మద్రాసు చేరి ఆయన నిర్మించిన పుట్టిల్లు సినిమాకి సంగీతదర్శకత్వం వహించారని చెప్పారు. విజయ స్టూడియోస్‌లో సంగీత నిర్వాహకులుగా అనేక చిత్రాలకు పనిచేశా రన్నారు. ఆచార్య శ్రీ కూడా ప్రజానాట్యమండలి నిర్వహణలో నాటకాలకు సంగీతం వహించారని, రక్తకన్నీరు నాటకానికి ఆర్కెస్ట్రా కండక్ట్ చేశారని చెప్పారు. జయదేవ్ పాటలు గానం చేశారన్నారు. దేవరపల్లి నీలాంబ్రం మాట్లాడుతూ తాతినేని చలపతిరావు పార్టీలో ప్రజానాట్యమండలిలో చేసిన సేవలను వివరించారు. సినిమాల్లో జానపదులు పాశ్చాత్య సంగీతంను మేళవించి పాటలకు స్వరకల్పన చేసి నూతన ప్రక్రియను ప్రవేశపెట్టిన ప్రతిభాశాలిగా పేర్కొన్నారు. సినిమాల్లో పునర్జన్మ, లక్షాధికారి, యువతరం కదిలింది, బంగారు గాజులు, మంచిరోజులొచ్చాయి లాంటి 128 చిత్రాలకు సంగీత దర్శకత్వం వహించారన్నారు. వామపక్ష భావజాలంతో కమ్యూనిస్టు పార్టీకి చివరి శ్వాస వరకు కృషి చేశారన్నారు. ప్రముఖ హార్మో నిస్టు తోట కనకయ్య సంగీత దర్శకుడు బి.గోపాలం గురించి మాట్లాడుతూ గాయకునిగా సంగీత దర్శకునిగా చలనచిత్ర జగత్తులో అశేష ప్రేక్షకులను పరవసింపజేసిన రసధుని అన్నారు. తెలుగు సంస్కృతిని ప్రతిబింబించే పాట చేయెత్తి జై కొట్టు తెలుగోడా, పలనాటి వెలలేని మాగాణిరా స్వర పరచి వేలాది సభల్లో గానం చేశారని గోపాలానికి నివాళులర్పించారు. సభలో మ్యూజిషియన్ పెద్ది రాజు నాగప్రసాద్, శ్రీదేవి తదితరులు మాట్లాడారు.

భాష్యంలో ముందస్తు దీపావళి

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: చిన్నారుల కేరింతల నడుమ భాష్యం విద్యాసంస్థలలో ముంద స్తు దీపావళి సంబరాలు అంబరాన్నం టాయి. సంప్రదాయ వస్త్రధారణలో చిన్నారులు కను విందు చేశారు. భాష్యం మెయిన్ క్యాంపస్‌లోని లిటిల్ ఛాంప్స్ జరిగిన వేడుకల్లో ఉపాధ్యాయ బృందం సరస్వతి అమ్మవారి ముందు దీపాలు వెలి గించి ప్రత్యేక పూజ నిర్వహించారు. విద్యార్థులతో బాణ సంచా కాల్చి ఆనందోత్సాహాల నడుమ దీపావళి వేడుకలను నిర్వహించారు. భాష్యం ఇతర క్యాంపస్‌లలో సైతం ముందస్తు దీపావళి వేడుకలు ఘనంగా జరిగాయి. కార్యక్రమంలో లిటిల్ ఛాంప్స్ ప్రిన్సిపాల్స్ శిరీష, వైస్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

నాక్లయింట్ అయిన గుంటూరుజిల్లా & రూరల్ (మం), అంకిరెడ్డి పాలెం కాపురస్తులు కాండ్రగుంట ముసలయ్యగారి కుమారుదు కొండలు@ఏడుకొండలు గారి సుచనలమేరకు యావన్మందికి తెలియజేయునది ఏమనగా, నాక్లయింటుకు ది.15-04-2017 న పార్టీషన్ దస్తావేజు నెం.2002/2017 యస్.ఆర్.ఓ.నల్లపాడు ద్వారా ఎఫ్ షెడ్యూలు ఆస్తి అనగా గుంటూరు డి॥, నల్లపాడు సబ్.డి॥, అంకిరెడ్డి పాలెం డి.నెం.861/2లో య.1-08 శెంట్లు మింజు మలె చ.గ.92లు స్థలము అందలి ఇల్లు సంక్రమించి సర్వహక్కులతో అనుభవించుచున్నారు అట్టి ఆస్తికి చెందిన ఒరిజినల్ లింకు విక్రయ దస్తావేజు నెంబర్లు 2532/2002 మరియు 2558/2002 యస్.ఆర్.ఓ.నల్లపాడుతో పాటు మరికొన్ని దస్తావేజులను ది.28-10-2024న తీసుకొని జిల్లా కోర్టు వద్ద లాయరుగారిని కలిసి వారికి చూపించి మరలా ఇంటికి వెళ్ళు క్రమంలో గుంటూరుజిల్లా కోర్టు పరిసర ప్రాంతాలలో పోగొట్టుకొనియున్నారు. కావున సదరు దస్తావేజులు కలిగిన కవరు ఎవరికైనా దొరికిన యెడల నాకుగాని, నాక్లయింటుకు గాని అందజేసిన వారికి తగిన బహుమతి ఇవ్వబడును.అట్లుగాక సదరు దస్తావేజులను ఉపయోగించి ఎవరైనా ఏవిధమైన లావాదేవీలు జరిపినయెడల నాక్లయింటు తీసుకొను చట్టపరమైన సివిల్ & క్రిమినల్ చర్యలకు బాధ్యులు కాగలరు.

యేటి కోటేశ్వరరావు, అడ్వకేట్
సంగడిగుంట, గుంటూరు, సెల్: 8639631618

VIRAT CRANE INDUSTRIES LTD.,

CIN No : L74999AP1992PLC014392 Website: www.cranegroup.in
D.No. 25-18-54,OPP.Crane Betel Nut Powder Works Office, Main Road, Sampath Nagar, GUNTUR. Ph.: 0863-2223311

STATEMENT OF UN-AUDITED FINANCIAL RESULTS FOR THE QUARTER ENDED AND HALF YEAR ENDED ON 30-09-2024 (Rs.In Lakhs)

Sl. No.	Particulars	Quarter Ended 30-09-2024 (Unaudited)	Quarter Ended 30-06-2024 (Unaudited)	Quarter Ended 30-09-2023 (Unaudited)	Half Year Ended 30-09-2024 (Unaudited)	Half Year Ended 30-09-2023 (Unaudited)	Year Ended 31-03-2024 (Audited)
1	Total Income from Operations	2908.40	3098.66	2942.60	6007.30	6205.74	13452.91
2	Net Profit / (Loss) for the period (before Tax, Exceptional and/or Extraordinary items)	278.46	294.69	195.40	573.15	433.03	1144.39
3	Net Profit / (Loss) for the period before tax (after Exceptional and/or Extraordinary items)	278.46	294.69	195.40	573.15	433.03	1144.39
4	Net Profit / (Loss) for the period after tax (after Exceptional and/or Extraordinary items)	208.38	220.52	146.22	428.90	324.05	1012.26
5	Total Comprehensive Income for the period [Comprising Profit / (Loss) for the period (after tax) and Other Comprehensive Income (after tax)]	208.38	220.52	146.22	428.90	324.05	1012.26
6	Equity Share Capital	2042.38	2042.38	2042.38	2042.38	2042.38	2042.38
7	Reserves (excluding Revaluation Reserve) as shown in the Audited Balance Sheet of the previous year	4794.09	4559.88	4365.19	4794.09	3578.14	4365.19
8	Earnings Per Share (of Rs.10/- each) (for Continuing and discontinued operations) - Basic:	1.02	1.08	0.72	2.10	1.59	4.96
	Diluted:	1.02	1.08	0.72	2.10	1.59	4.96

Notes : 1)The above results for the quarter and six months ended Sept 30, 2024 were reviewed and recommended by the audit committee and approved by the Board of Directors in its meeting held on 30-Oct-2024. These results for the quarter and six months ended Sept 30, 2024 have been reviewed by the statutory auditors of the company in terms of Regulation 33 of the SEBI (Listing obligations and Disclosure Requirements) Regulations, 2015 (as amended). They have given an unqualified report on the above results.
2) This statement has prepared in accordance with the Companies (Indian Accounting Standards) Rules, 2015 (Ind AS) (as amended) prescribed under section 133 of the Companies Act, 2013 (as amended) and other recognised accounting practices and policies to the extent applicable.
3) During the F.Y. 2023-24, the company took legal action against the proprietor of the cold storage and the in-charge of Sree Lakshmi Swamy Frozen Foods for not releasing the goods needed for the production of finished goods as per the agreement with them for storing the goods. The value of inventory stored in this godown is Rs. 4.75 Crores. Management is taking necessary stringent actions and the process of releasing the goods from this godown is underway. Due to this, no provision for impairment has been made till date.
4) The Company is presently operating in only one business segment i.e. Dairy Products.
5) The Indian Parliament had approved the Code on Social Security 2020 ("Code") in September, 2020 relating to employee benefits i.e. benefits during employment as well as post- employment. The same had also received Presidential Assent. The Ministry of Labour and Employment had released draft rules for the Code on November 13, 2020, and had invited suggestions from stakeholders, which are under active consideration by the Ministry. The Company will assess the impact once the subject rules are notified and will give appropriate impact in its financial statements in the period in which, the Code becomes effective and the related rules to determine financial impact are published.
6) Previous period figures are re-arranged/re-grouped wherever necessary, in line with the current period presentation.
7) The detailed above said financial results is also available on the website: https://viratcraneindustries.com

Place : GUNTUR
Date : 30-10-2024

on behalf of the Board of Directors
Sd/- G.V.S.L. KANTHA RAO
(Managing Director)

‘కృష్ణవేణి’లో దీపావళి వేడుకలు

విశాలాంధ్ర-మాచర్ల: స్థానిక కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో ముందస్తు దీపావళి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహిం చారు. కార్యక్రమాని ఉద్దేశించి ప్రిన్సిపాల్ హనుమం తరావు మాట్లాడుతూ అజ్ఞాన చీకట్లను పారద్రోలి మన జీవితంలో వెలుగులు నింపేది దీపావళి అని, నరకాసురుని వధించి నరులందరి జీవితాలలో వెలు గును నింపినమాత సత్య శౌర్యానికి చెడుపై మంచి విజయానికి ప్రతీకగా ఈ దీపావళి పండుగను జరుపు కుంటారని తెలిపారు. అనంతరం దీపావళి మందులను కాల్చే సమయంలో తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

నగర పంచాయతీ సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర-దాచేపల్లి: నగర పంచాయతీ సర్వ సభ్య సమావేశాన్ని బుధవారం ఒకటో సచివాలయంలో నిర్వహించారు. చైర్ పర్సన్ కొప్పుల సుబ్బమ్మ అధ్యక్షత వహించారు. కమిషనర్ ఎంవీ అప్పారావు, కౌన్సిలర్లు, సంబంధిత శాఖల అధికారులు హాజరయ్యారు. ఎజెండాలో పొందుపర్చిన అంశాలను ఆమోదించారు. సమావేశాన్ని సాదాసీదాగా ముగించారు.

రేపు రూ.36.5 కోట్ల పింఛన్ల పంపిణీ

విశాలాంధ్ర-దాచేపల్లి : గురజాల డివిజన్‌లోని నాలుగు మున్సిపాలిటీలు, తొమ్మిది మండలాల్లో ఉన్న 85,500 మంది వృద్ధులు, వితంతువులు, వికలాంగులు, ఒంటరి మహిళలకు నవంబరు 1న రూ.36.5 కోట్ల మేరకు పింఛన్లు పంపిణీ చేయనున్నట్లు డివిజన్ అభివృద్ధి అధికారి ధీరావతు గబ్రూనాయక్ తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పింఛన్ల పంపిణీపై ముందస్తు సమీక్షను బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని దుర్గి, వెల్దుర్తి, మాచర్ల, కారంపూడి, రెంటచింతల, దాచేపల్లి, గురజాల, మాచవరం, పిడుగురాళ్లలోని గ్రామీణ మండలాలతో పాటు మున్సిపల్ ప్రాంతాల్లో పింఛన్ల పంపిణీకి తగిన ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. దాచేపల్లి నగర పంచాయతీ సహ గ్రామీణ మండలంలో ఉన్న 15 సచివాలయాల పరిధిలో 10,300 మంది పింఛన్లు తీసుకుంటున్నట్లు, వారందరికీ రూ.4.42 కోట్ల మేరకు నగదు పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు.

ఆలయంలో చండీ పారాయణం

విశాలాంధ్ర-దాచేపల్లి : ప్రజలు అనారోగ్యం బారిన పడకుండా అందరూ ఆరోగ్యంతో సుభిక్షంగా ఉండాలని కోరుతూ బుధవారం స్థానిక గ్రామ దేవత అయిన మహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో చండీ పారాయణం చేశారు. వివిధ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు, మహిళలు పాల్గొన్నారు.

NOTICE

BEFORE THE COMMISSIONER WORKMEN'S COMPENSATION
(Asst. Commssinoner of Labour : Narasaraopet)
E.C. No. 07 / 2023
Between:
Shaik Nisrana Begum and Others. ....Applicants
And
Tanda Kareem Hassain & Another. ..Opposite Parties
To,
Opp.No-1: Tanda Kareem Hassain, C/o.Tanda Mohiddin, R/o.D.No.8-182, Maszed Center, Dachepalli(Vil& Md), Palanadu Dt.
(Owner of the Lorry Bearing No.AP 37 TJ 1133).
పై నెంబరు ఇ.సి.ని అప్లికెంట్సు యాక్సిడెంటుకి నష్టపరిహారం కోసం దాఖలుచేయగా సదరు పిటీషనులో 1వ అపోజిట్ పార్టీ అయిన మీరు నోటీసులు తీసుకొనక కాలయాపన చేయుచున్నం దున మీ నోటీసును ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయుచని ది.02-11-2024కి వాయిదావేశారు. కావున వాయిదా రోజు ఉ.గం.10-30ని.లకు పై కమీషన్ వారి యెదుట మీరు హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలసినదిగా తెలియజేయడ మైనది. లేనిచో మీ పరోక్షంగా విచారించి తీర్మానించబడును.
వాయిదా తేది: 02-11-2024.
వలివేటి నాగేశ్వరరావు,
అప్లికెంట్స్ తరపు న్యాయవాది, నగరంపాలెం, గుంటూరు.

వైద్య మిత్రల డిమాండ్లను పరిష్కరించిన ప్రభుత్వానికి కృతజ్ఞతలు

విశాలాంధ్ర-వినుకొండ: డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ పథకంలో వైద్య మిత్రాలు గత 18యేళ్ల నుంచి అతి తక్కువ వేతనంతో పని చేస్తున్నామని మా సేవలను గుర్తించి కాంట్రాక్టు విధా నంలోకి మార్చాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని రిటైర్మెంట్ తరువాత ఎక్స్‌గ్రేషియా రూ.15 లక్షలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఈనెల 29న నిరవధిక సమ్మెకు పిలుపు నిచ్చారు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ వెంటనే స్పందించి ప్రభుత్వం సమ్మెను విరమింప చేసేలా ఈనెల 28వ తేదీన ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్టు సీఈఓ సమ క్షంలో ఆరోగ్య మిత్ర యూనియన్ రాష్ట్ర దళిత గిరిజన ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్, టీం లీడర్ల యూనియన్ ట్రస్టు అధికారుల సమక్షంలో మా సమస్యలను ట్రస్ట్ ముఖ్య కార్యనిర్వాహణ అధికారి సాను కూలంగా స్పందించి ప్రభుత్వానికి మినిట్స్ ఫైల్ తయారుచేసి పంపిస్తానని హామీ ఇచ్చారు. దీంతో వారు ప్రభు త్వం మీద నమ్మకంతో సమ్మెను విర మిస్తూ విధుల్లో హాజరయ్యారు. తమ వినతిని ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్తి కుమార్‌కు పంపించటం, వెంటనే వారు స్పందించి చర్చలకు పిలవటం హర్షించదగ్గ విషయమని రాష్ట్ర వైద్య మిత్ర దళిత గిరిజన కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమైక్య రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు మాచర్ల బుజ్జి, కాకాని అప్పారావు ముఖ్యమంత్రికి, మంత్రికి కృతజ్ఞతలు తెలియజేస్తూ తొందరగా ఫైలు అయ్యే విధంగా ప్రభు త్వంతో మాట్లాడాలని బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో జీవీ ఆంజనేయులును కలిసి అభినందిం చారు. మీరు చేసిన కృషి ముఖ్య మంత్రి స్పందించిన విధానం రాష్ట్రం లో వైద్యమిత్రాలు ఎప్పుడు మరచి పోరని, కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞ తలు తెలియజేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా జనరల్ యూనియన్ ప్రధాన కార్యదర్శి సింగల్ శెట్టి వెంకటేశ్వర్లు, చలిబిండి హనుమంతరావు, నాగలక్ష్మి, హరినాయక్, మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు సంసిద్ధ విద్యార్థి

విశాలాంధ్ర-శావల్యా పురం: జిల్లా స్థాయి అండ ర్ 14 అథ్లెట్ పోటీల్లో శావల్యాపురం మండలం కనమర్ల పూడి సమీపంలోని సంసిద్ పాఠ శాలకు చెందిన 9వ తరగతి విద్యార్థి నాసరయ్య అత్యున్నతమైన ప్రతిభను కనబరచి రెండు బంగారు పతకాలను సాధించడంతో పాటు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు హెచ్ఎం ఒంటేరు నాగ సురేష్ బుధవారం తెలిపారు. గుంటూరు జిల్లా సిరిపురంలో జరిగిన పోటీల్లో అండర్-14 విభాగం 400, 600 మీటర్ల పరుగు పందెంలో పాల్గొన్న నాసరయ్య బాగా రాణించి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. నవంబర్ 4న పశ్చిమ గోదావరి జిల్లా ఏలూరులో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొననున్నట్లు తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీల్లో కూడా నాసలయ్య రాణించి పాఠశాలకు మంచి పేరు ప్రఖ్యాతులు సాధించి పెట్టాలని, భవిష్యత్తులో ఉన్నతస్థాయికి ఎదగాలని కోరారు. నాసరయ్యను వ్యాయామ ఉపాధ్యా యులు నాగరాజు, ఉపాధ్యాయులు అభినందించారు.

బొగ్గరంలో పొలం పిలుస్తోంది..

విశాలాంధ్ర-ఈపూరు: వరి సాగులో తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించే ఉద్దేశ్యంతో ప్రభుత్వం పొలం పిలుస్తోంది కార్యక్రమం అమలు చేస్తుందని మండల వ్యవసాయ శాఖ అధికారి ఆర్.రామారావు అన్నారు. బుధవారం మండలంలోని బొగ్గరం గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో కలిసి వరి పొలాలతో పాటు పలు పంటలను పరిశీలించారు. రైతులంతా వ్యవసాయ శాఖ అధికారులు ఇస్తున్న సూచనలతో పంటలను కాపాడుకోవాలని వ్యవసాయ శాఖ అధికారి రామారావు అన్నారు. వరిలో చీడపీడల నివారణ చర్యలు, ఎరువుల వాడకం గురించి ఈ సందర్భంగా వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సహాయకులు గణేష్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

పంచారామాలకు ప్రత్యేక బస్సులు

విశాలాంధ్ర-మాచర్ల: కార్తీక మాసాన్ని పురస్కరించుకొని మాచర్ల డిపో నుంచి పంచారామాలలైన అమరావతి, ద్రాక్షా రామం, భీమవరం, పాలకొల్లు, సామర్ల కోటకు ప్రత్యేక బస్సు సర్వీసులను నడపనున్నట్లు డిపో మేనేజర్ బత్తుల వీరాస్వామి తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ కార్తీక మాసం నవంబర్ నెలలో 3,10,17,24వ తేదీలలో సూపర్ లగ్జరీ బస్సులు, పై తేదీలకు ముందు రోజు రాత్రి 10 గంటలకు బయ లుదేరి దర్శనానంతరం మరుసటి రోజు రాత్రి రిటన్ ప్రయా ణం ఉంటుందన్నారు. టికెట్ ధర రు.1600లు కేటాయిం చినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని భక్తులు, ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

పారిశుద్ధ్య పనులు ముమ్మరం

విశాలాంధ్ర-నూజెండ్ల: మండలంలోని ముక్కెళ్లపాడు గ్రామంలో దోమలవ్యాప్తి ఎక్కువగా ఉండి డెంగ్యూ, టైఫాయిడ్ తదితర జ్వరాల బారిన పడి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇళ్లు, పరిసరాలతో పాటు మొత్తం గ్రామంలో నీళ్లు నిల్వఉండకుండా చేయడం, దోమల నివారణకు ఆయిల్ బాల్స్, తాగునీటి ట్యాంకులను పరిశుభ్రం చేయడం, కాలువల్లో మురుగు తొలగించడం వంటి కార్యక్రమాలు గ్రామంలో స్థానిక సర్పంచ్ సింగంశెట్టి వెంకట బాల ప్రసాద్ ఆధ్వర్యంలో బుధవారం పారిశుధ్య పనులు ముమ్మరంగా చేపట్టారు. అలాగే ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో గ్రామంలో మెడికల్ క్యాంపులు నిర్వహించి గ్రామంలో ప్రతి ఒక్కరికి వైద్య పరీక్షలు నిర్వహించి జ్వరాల బారిన పడిన సుమారు 100 మందికి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సంద్ర రామకృష్ణ, వైస్ సర్పంచి శివాజీ కృష్ణమూర్తి, ఏఎన్ఎం రజిని, ఎంఎల్‌హెచ్‌పి వీర, హెల్త్ అసిస్టెంట్ సురేష్ ఆశ వర్కర్లు, సింగశెట్టి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

దస్తావేజులు పోయినవి

నరసరావుపేట పట్టణంలోని శిశుమందిర్ ఏరియాలో డోర్ నెంబర్ 1-2-9/జి5 కాపుర స్తుడైన బేటు మండపాటి సత్యనారాయణ స్వామి కుమారుడు నరేంద్ర కుమార్ వారి ఇంటిఆస్తి పత్రములు ది.20-10-2024వ తేదీన స్వగృ హం నుండి ఏనుగుల బజార్ నందు కరెంట్ ఆఫీస్‌కు వెళ్ళుచుండగా సదరు డాక్యుమెంట్ నెంబర్ 18965గల దస్తావేజులు పోయినవి. కావున ఇందుమూలంగా తెలియజేయుట ఏమనగా డాక్యుమెంట్ దొరికినవారు ఈ నెంబర్‌కు ఫోన్‌చేయగలరు. తగిన పారితోషకం ఇవ్వబడును. సంప్రదించ వాల్సిన నెంబర్.
సెల్: 9550344645

కూలిన మట్టి మిద్దె.. వృద్ధురాలికి తీవ్ర గాయాలు

విశాలాంధ్ర-దుర్గి: మండల పరిధిలోని ధర్మవరంలో గ్రామంలో ఆకస్మాత్తుగా మట్టి మిద్దె కూలింది. సంఘటనకు సంబంధించి గ్రామ రెవిన్యూ అధికారి మేరుగ కిరణ్ కుమార్ వివరాలు ప్రకారం చిమటా వెంకట నారాయణమ్మ అనే వృద్ధురాలు బుధవారం రాత్రి తన మట్టి మిద్దెలో ఒక్కతే నిద్రిస్తున్న సమయంలో ఆకస్మాత్తుగా కూలడంతో ఆమెకు తలకు, నడుముపై తీవ్రంగా గాయపడిందని తెలిపారు. ఈ ప్రాథమిక సమాచారాన్ని తహశీల్దార్ ఐ.ఫణీంద్ర కుమార్‌కు అందించామని వీఆర్వో తెలిపారు.

ప్రజలకు ఎమ్మెల్యే దీపావళి శుభాకాంక్షలు



విశాలాంధ్ర-వినుకొండ: ఐదేళ్ల చీకట్లు చీల్చుకుంటూ కొత్త వెలు గుల్లోకి అడుగు పెడుతున్న విను కొండ నియోజకవర్గం, రాష్ట్ర ప్రజలందరికీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు దీపావళి శుభా కాంక్షలు తెలిపారు. కొత్త నాయకత్వంలో, లక్ష్యాలతో అభివృద్ధిబాటలో రాష్ట్రం ముందుకు సాగుతున్న తరుణంలో వస్తున్న ఈ దీపావళి పండుగ ప్రజలందరీ జీవితాల్లో ఆనందం, ఐశ్వర్యం, ఆరోగ్యాలు తేవాలని ఆకాంక్షించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు చల్లని, సమర్ధ పాలనలో రాష్ట్రంలోని ప్రతి లోగిలి కొత్తవెలు గులు, సంతోషాలతో నిండాలని ఆ భగవంతుడుని మన స్ఫూర్తిగా కోరుకుంటున్నానని అన్నారు. బుధవారం దీపా వళి శుభాకాంక్షల సందేశం విడుదల చేశారు. జగనా సుర విముక్తమై, ప్రజలందరు స్వేచ్ఛా, సంతోషాలతో సంబరాలు చేసుకుంటున్న ఈ దీపావళి రాష్ట్ర చరిత్రలో ప్రత్యేకంగా నిలిచిపోతుందన్నారు.

గుర్తుతెలియని మృతదేహం లభ్యం

విశాలాంధ్ర-దాచేపల్లి : జీవనది నాగులేరులో గుర్తుతెలియని ఓ వ్యక్తి మృతదేహాన్ని బుధవారం స్థానికులు గుర్తించారు. శివాలయం వెనుక వైపునున్న ఈ మృతదేహం సమాచారాన్ని పోలీసులకు తెలియ జేయడంతో వారంతా వెళ్లి పరిశీలించారు. మృతదేహాన్ని బయటకు తీయించి పంచనామా నిమిత్తం గురజాల ప్రభుత్వాసుపత్రికి పంపించారు. తెలుపు రంగు చారల చొక్కా, బూడిద రంగు ప్యాంటు ధరించి ఉన్నాడు. చేతిలో సంచి ఉంది. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై సౌందర్ రాజన్ చెప్పారు.

గీతాంజలిలో దీపావళి వేడుకలు

విశాలాంధ్ర-వినుకొండ: స్థానిక గీతాంజలి స్కూల్స్ నందు దీపావళి వేడుకలు ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రిన్సి పాల్ టి.కృష్ణవేణి ముఖ్య అతిథిగా పాల్గొని చిన్నారులకు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చెడుపై మంచి సాధించిన విజ యానికి గుర్తుగా ఈ పండుగను నిర్వహిస్తారని కాబట్టి విద్యార్థులందరూ తమలోని చెడుని విసర్జించి మంచి అలవాట్లను అలవర్చుకొని జాతి గర్వించే పౌరులుగా ఎదగాలని పిలుపునిచ్చారు. అలాగే ప్రతి ఒక్క విద్యార్థి చదువులో రాణించి తల్లిదండ్రులకు సంతోషాన్ని కలుగ జేయాలని, ఈ దీపావళి సందర్భంగా పెద్దల పర్యవేక్షణ లోనే టపాసులు కాల్చుకోవాలని కోరారు. అనంతరం చిన్నారులు పలు సాంస్కృతిక కార్యక్రమాలతో సందడి చేశారు. చిన్నారులు దీపావళి శుభా కాంక్షలు తెలు పుతూ గీసిన రంగవల్లులు అలరించాయి. కార్యక్రమం లో కరెస్పాండెంట్ వైఎల్ కిషోర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

సాఫ్ట్ బాల్ పోటీలకు విద్యార్థులు ఎంపిక

విశాలాంధ్ర-రొంపిచర్ల: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు అండర్-17 రాష్ట్ర స్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపిక అయినట్లు ప్రధానోపాధ్యా యులు బియం సుభానీ బుధవారం ఒక ప్రకటనలో తెలి పారు. గుంటూరు జిల్లా తాడికొండ నియోజకవర్గంలో రావెల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన ఉమ్మడి గుంటూరు జిల్లా స్థాయి అండర్-17 సాఫ్ట్ బాల్ పోటీలలో బాలుర విభాగంలో బి.బాలకృష్ణ, బాలికల విభాగంలో కె.చిత్ర దీపిక రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యా రని అన్నారు. వచ్చే నెల 25న అనంతపురంలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో ఎంపిక అయిన విద్యార్థులు పాల్గొంటారని అన్నారు. రాష్ట్ర స్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపికైన విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు బియం సుభానీ, వ్యాయామ ఉపాధ్యాయులు సైదయ్య, పేరెంట్స్, గ్రామ పెద్దలు అభినందించారు.

నాలెడ్జ్ అసెస్‌మెంట్ పరీక్షల్లో శ్రీచైతన్య విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : దేశ వ్యాప్తంగా అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించే అసెస్‌మెంట్ పరీక్షల్లో బాపట్ల శ్రీచైతన్య విద్యార్థులు విజయభేరి మ్రోగించారు. గణితంలో 15 మంది, భౌతిక శాస్త్రంలో 14 మంది, రసాయన శాస్త్రంలో 24 మంది రెండవ దశకు అర్హత సాధించారు. రెండు దశలలో జరిగే ఈ పరీక్షల్లో 53 మంది అర్హత సాధించడం అభినందనీయమని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అరుంధతిదేవి కొనియాడారు. చిన్నతనం నుండే పోటీతత్వం పెంపొందించే సామర్థ్యాన్ని పిల్లలకు అందిస్తున్నామన్నారు. శ్రీచైతన్య పాఠశాల ఏజీఎం నూతలపాటి అంజయ్య, ఆర్ఐ అప్పాజీ, అకడమిక్ కోఆర్డినేటర్ గోపీచంద్, అకడమిక్ డీన్ శివకృష్ణారెడ్డి, సీ.ఇంఛార్జ్ వెంకటేశ్వరమ్మ తదితరులు విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.

వినియోగదారులకు మరింత చేరువ అయ్యేందుకు 6 వాహనాలు ప్రారంభం

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : అంబుజా సిమెంట్ ఉత్పత్తులను, సేవలను వినియోగదారులకు మరింత చేరువ అయ్యేందుకు అదానీ గ్రూప్స్ ఆరు ప్రమోషన్ వాహనాలను బుధవారం ప్రారంభించిందని గుంటూరు డీలర్లు రామకృష్ణ పేర్కొన్నారు. ఈ సందర్భంగా డీలర్లు మాట్లాడుతూ సిమెంట్ పరిశ్రమలో అంబుజా సిమెంట్ అగ్రగామి అన్నారు. గుంటూరులో ప్రారంభించిన ఈ ప్రచార వాహనాలు విజయవాడ పరిసర ప్రాంతాలు, దాని చుట్టు పక్కల ఉన్న ప్రాంతాల వరకు కూడా పర్యటిస్తుందని చెప్పారు. అదాని గ్రూప్స్ అంబుజా సిమెంట్‌తో పాటు ప్రత్యేక డీల్లు, ప్రత్యక్ష ప్రదర్శనలు, ప్రయోగాత్మక అనుభవాలను అందిస్తోందని తెలిపారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో స్థానిక డీలర్లు రామకృష్ణ, సేల్స్ అధికారులు బెను గోపాల్, టెక్నికల్ ఆఫీసర్లు రాజేష్, నీహారిక పాల్గొన్నారు.

ఎరువులు, పురుగుమందులు అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు

విశాలాంధ్ర-ఈపూరు: మండలంలోని విత్తనాలు, ఎరువులు, పురుగు మందుల డీలర్లతో రైతుభరోసా కేంద్రంలో బుధవారం వ్యవసాయ శాఖ అధికారులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ అధికారి రామారావు మాట్లాడుతూ డీలర్లు అందరూ చట్ట ప్రకారం వ్యాపారాలు చేసుకోవాలని అలా కాకుండా నియమాలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటారన్నారు. రైతులకు అవసరమైన ఎరువుల, పురుగుమందులు అధిక ధరలకు విక్రయించకుండా ఎమ్మార్పీ రేట్ ప్రకారం విక్రయించాలని అన్నారు. అలాగే రైతులకు బిల్లులు కూడా ఇవ్వాలని, బిల్లులపై రైతు మొబైల్ నెంబర్ కూడా వేయాలని తెలిపారు. ఎరువులను అమ్మేటప్పుడు రైతు చేత బయోమెట్రిక్ వేయించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పురుగుమందుల డీలర్లు, రైతులు పాల్గొన్నారు.

మండలంలో పొలం పిలుస్తోంది

విశాలాంధ్ర-కాకుమాను: మండల పరిధిలోని కొల్లిమర్ల, కొండబాలవారిపాలెం గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని బుధవారం మండల వ్యవసాయ అధికారి కిరణ్మయి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె రైతులతో మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ పథకం కింద సబ్సిడీపై తైవాన్ స్ప్రేయర్లు, టార్పాలిన్ పట్టలు త్వరలో పంపిణీ చేస్తామన్నారు. జిప్సం వాడి చౌడు భూములను బాగు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ శుభ నారాయణ, వీఏఏ మేఘన, ఉపసర్పంచ్ శ్రీనివాసరావు, రైతులు పాల్గొన్నారు.

గొలుసు దుకాణాలు పెడితే ఉద్యమిస్తాం: ఏఐవైఎఫ్

విశాలాంధ్ర-దాచేపల్లి: మద్యం వ్యాపారులు గ్రామీణ ప్రాంతాల్లో గొలుసు దుకాణాలు (బెల్టు షాపులు) పెడితే ఊరుకునేది లేదని, అవసరమైతే ఉద్యమిస్తామని ఏఐవైఎఫ్ పల్నాడు జిల్లా కన్వీనర్ సీపీఐ సుభానీ హెచ్చరించారు. గురజాల నియోజకవర్గ స్థాయిలో శాఖ నిర్మాణానికి సంబంధించిన మహాసభను బుధవారం నారాయణపురంలోని సీపీఐ కళ్యాణ మండపంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభకు పత్తిపాటి వెంకట నాగరాజు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన సుభానీ మాట్లాడుతూ పల్నాడు జిల్లాలో వేలాది ఎకరాల భూములు కొనుగోలు చేసిన పలు సిమెంట్ పరిశ్రమల యాజమాన్యాలు వాటి నిర్మాణానికి మాత్రం ముందుకు రావడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తక్కువ ధరకు కొనుగోలు చేసిన భూములు ఇప్పుడు రూ. కోట్లలో పలుకుతున్నట్లు వివరించారు. అదానీ లాంటి పారిశ్రామిక వేత్తలు తాజాగా పల్నాడు ప్రాంతంలో భూములు కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు. వాటిని పోగొట్టుకున్న రైతులు మాత్రం నిరుపేదలు అయ్యారని వాపోయారు. పిల్లలకు ఉద్యోగాలు కూడా ఇవ్వకపోవడంతో ఆ కుటుంబాలు నిరాశకు లోనైనట్లు ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా పరిశ్రమలు నిర్మించి ఉద్యోగాలు ఇవ్వకపోతే భూములు స్వాధీనం చేసుకుని రైతులకు అప్పగిస్తామని యాజమాన్యాలను హెచ్చరించారు. బ్రిటిష్ పాలకులను గడగడలాడించి తరిమికొట్టిన ఘనత సమాఖ్యకు ఉందన్నారు. సీపీఐ మండల కార్యదర్శి, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు కొమెర వెంకట్రావు మాట్లాడుతూ విశాఖ ఉక్కు కర్మాగారాన్ని ప్రైవేటీకరణ చేస్తే ఊరుకునేది లేదని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. సీపీఐ పల్నాడు జిల్లా సహాయ కార్యదర్శి షేక్ హుస్సేన్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను దుయ్యబట్టారు. ఎన్నికల్లో చంద్రబాబు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాలయాపన చేస్తున్నట్లు పేర్కొన్నారు. సీపీఐ ప్రాంతీయ కార్యదర్శి మందపాటి రమణారెడ్డి మాట్లాడుతూ 18 ఏళ్ళు నిండిన యువతకు ఓటు హక్కు కల్పించడం కోసం ఉద్యమించి సాధించిన ఘనత సమాఖ్యకు ఉందన్నారు. అవినీతిని అంతం చేయడమే సమాఖ్య లక్ష్యమన్నారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. దీనిలో భాగంగానే అధ్యక్షునిగా చల్లా అశోక్, కార్యదర్శిగా పత్తిపాటి వెంకట నాగరాజు, ఉపాధ్యక్షునిగా గన్నేపల్లి విజయ్, సహాయ కార్యదర్శిగా సైదులు, కోశాధికారిగా కోట్యూరి నరసింహారావును ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో సీపీఐతో పాటు అనుబంధ విభాగాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, కార్మికులు, మహిళలు పాల్గొన్నారు.

అప్రమత్తతతోనే క్యాన్సర్ వ్యాధి నివారణ

నాట్కో మెడికల్ అంకాలజీ హెచ్‌ఓడీ డాక్టర్ టీవీ శివరామకృష్ణ

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : అప్రమత్తతతోనే క్యాన్సర్ వ్యాధిని నివారించవచ్చని నాట్కో మెడికల్ ఆంకాలజీ హెచ్‌ఓడీ డాక్టర్ టీవీ శివరామకృష్ణ పేర్కొన్నారు. క్యాన్సర్‌ను తొలి దశలో కనుగొనటం ద్వారా నూరు శాతం నివారణ సాధ్యమని చెప్పారు. బుధవారం సుజయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉమెన్ ఎంపవర్‌మెంట్ సెల్ సహకారంతో మహిళల్లో క్యాన్సర్ వ్యాధిపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ శివరామకృష్ణ మాట్లాడుతూ ఎన్ని కోట్లు, ఎంత హోదా ఉన్నా ఆరోగ్యం లేకపోతే జీవితం దుర్లభం అవుతుందని చెప్పారు. 3500 సంవత్సరాల క్రితమే క్యాన్సర్‌ను కనుగొన్నారని, ప్రతి 19 సెకండ్లకు ఒకరు క్యాన్సర్ బారినపడుతున్నారని, దేశంలో ఇప్పటికే 25 లక్షల మంది క్యాన్సర్ పీడితులు ప్రతి ఏడాది 8 లక్షలు చొప్పున క్యాన్సర్ బారినపడటం.. 5 లక్షల మంది చనిపోవడం ఆందోళన కలిగించే విషయమని ఆవేదన వ్యక్తంచేశారు. రకరకాల స్థాయిలో క్యాన్సర్ రోగులకు ట్రీట్‌మెంట్ ఉంటుందని, కోలుకున్న అనంతరం నిరంతర వైద్యుల పర్యవేక్షణలో పూర్తి స్వస్థత పొందవచ్చన్నారు. సర్జికల్ ఆంకాలజీ ప్రొఫెసర్ డాక్టర్ ఎ.జాహ్నవి మాట్లాడుతూ నేడు మహిళలు ఎక్కువగా గర్భసంచి, బ్రెస్ట్ క్యాన్సర్లకు గురవుతారని తెలిపారు. మహిళల్లో ఈస్ట్రోజన్ ఎక్కువ విడుదల అవటం.. 40, 45 సంవత్సరాల తర్వాత మెనోపాజ్ ఆగిపోవడం..బ్రెస్ట్‌పై గడ్డలు, చనుమొనల నుండి ద్రవాలు, రక్తం కారటం గమనించినట్లయితే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలోని నాట్కో క్యాన్సర్ సెంటర్‌లో క్యాన్సర్‌కు సంబంధించి అన్ని రకాల పరీక్షలు, ఆపరేషన్లు, మందులు, ఉచితంగా అందచేస్తున్నట్లు చెప్పారు. సుజయ ఫౌండేషన్ నిర్వాహకులు డాక్టర్ జ్యోతుల మురళీకృష్ణ మాట్లాడుతూ ఎడ్యుకేషన్, హెల్త్, ఎంపవర్మెంట్ అంశాలపై సుజయ ఫౌండేషన్ నిరంతరం పని చేస్తుందని, ప్రతి సంవత్సరం అక్టోబరు నెల క్యాన్సర్ నిర్మూలన మాసోత్సవం సందర్భంగా అవగాహన సదస్సుల ద్వారా వందలాది మందిని చైతన్యవంతులను చేస్తున్నట్లు చెప్పారు.సభకు ప్రిన్సిపల్ డాక్టర్ వి.ఆర్ జోత్స్నకుమారి అధ్యక్షత వహించగా..డాక్టర్ ఎన్.మురళి, డాక్టర్ అంకారెడ్డి, డాక్టర్ డాలిన్, వినయ్, ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ పరుచూరి విజయలక్ష్మి, భవాని, ధాత్రి, అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

సామాజిక విప్లవాల చుక్కాని... ముత్తురామలింగం తేవర్

విశాలాంధ్ర-చిలకలూరిపేట: భారతదేశ చరిత్రలోనే తనకంటూ ప్రత్యేకస్థానం ఏర్పాటు చేసుకున్న సంస్కరణవాది, సామాజిక విప్లవాల చుక్కాని ఉక్కిరపాండి ముత్తురామలింగం తేవర్ అని కొనియాడారు మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు. జాతీయోద్యమంలో, స్వాతంత్ర్య భారతదేశంలో కూడా తనదైన ముద్ర వేసి రాజకీయ దిగ్గజం, తిరుగులేని దేశభక్తుడు ఆయన అని ఘన నివాళులు అర్పించారు. చిలకలూరిపేట కళామందిర్ సెంటర్‌లో పిరమలై కల్లర్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఉక్కిరపాండి ముత్తురామలింగం తేవర్ జయంతి, వర్థంతి కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రత్తిపాటి మాట్లాడుతూ ముత్తురామలింగం తేవర్ రైతు, కార్మికోద్యమాల నాయకుడిగా, దళిత, బహుజన వర్గాల ఉద్యమాలకు మార్గదర్శిగా, ఆధ్యాత్మికవేత్తగా ప్రసిద్ధి గాంచారని పేర్కొన్నారు.

పోటీలకు జడ్పీ విద్యార్థులు ఎంపిక

విశాలాంధ్ర-శావల్యాపురం: రాష్ట్ర స్థాయి అండర్14 బాల్ బ్యాడ్మింటన్, రగ్బీ పోటీలకు శావల్యాపురం మండలంలోని వేల్పూరు జడ్పీ పాఠశాలలో చదువుతున్న ఇద్దరు విద్యార్థులు ఎంపికైనట్లు పిడి కాకుమాను రాజేష్ బుధవారం తెలిపారు. పిడి మాట్లాడుతూ ఈనెల 26న పసుమర్రులో జరిగిన అండర్ 14 బాల్ బ్యాడ్మింటన్ జిల్లా జట్టు ఎంపిక పోటీలలో బొల్లా షణ్ముఖనాథ్ కుమార్ అత్యున్నత ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకి, అలాగే ఈనెల 30వ తేదీన నూతక్కిలో జరిగిన అండర్ 14 రగ్బీ పోటీలలో మర్రి వెంకట శ్రీవల్లి అత్యున్నత ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీకి ఎంపికైనట్లు తెలిపారు. రాష్ట్ర స్థాయి పోటీల్లో కూడా షణ్ముఖనాథ్ కుమార్, శ్రీవల్లి బాగా రాణించి ఉన్నతస్థాయికి ఎదగాలని పిడి కోరారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన షణ్ముఖనాథ్ కుమార్, శ్రీవల్లిను హెచ్ఎం షేక్ మాబు సుభాని, ఎస్ఎంసీ చైర్మన్ ధన్నవరపు శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు బొల్లా పేరయ్య, సాదినేని కృష్ణమూర్తి అభినందించారు.

శ్రీనగర్‌లో పొలం పిలుస్తోంది

విశాలాంధ్ర-దాచేపల్లి: గ్రామీణ మండలంలోని శ్రీనగర్ గ్రామంలో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఏఓ పాపకుమారి పొలాలను సందర్శించి పత్తి, మిర్చి తదితర పంట లను పరిశీలించారు. వాటిలో ఉన్న చీడపీడల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను రైతులకు వివరించారు.

అంతా ప్రజాపక్షమే..

సమస్యలపై నిలదీసిన కౌన్సిలర్లు

విశాలాంధ్ర-చిలకలూరిపేట: స్వపక్షం, ప్రతిపక్షం అనే తేడా లేకుండా బుధవారం నిర్వహించిన మున్సిపల్ సమావేశంలో అంతా ప్రజాపక్షం అంటూ పలు ప్రజా సమస్యలపై కౌన్సిల్ సభ్యులు ధ్వజమెత్తారు. మైలవరపు గుండయ్య కౌన్సిల్ హాలులో మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముందు పదో వార్డు షేక్ మౌలాలి ప్రతిపాదన మేరకు ఇటీవల మరణించిన రతన్ టాటాకు సమావేశం ఒక నిమిషం మౌనం పాటించింది. ఎజెండా చదవడం పూర్తి కాగానే టీడీపీ కౌన్సిలర్ శివకుమారి పట్టణ ప్రణాళిక విభాగంలో తీవ్రమైన అవినీతి జరుగుతుందని, ప్లాను కావాలంటే అధిక మొత్తంలో డబ్బులు డిమాండ్ చేస్తారన్నంటూ ఆరోపణలకు దిగారు. అధికారుల అజమాషి లేకపోవడంతో తీసుకున్న ప్లానుకు విరుద్ధంగా కట్టడాలు నిర్మితమౌతున్నాయని, కాల్వలను సైతం అతిక్రమించి కట్టడాలు నిర్మిస్తున్నారని ఆరోపిం చారు. ఇందుకు మున్సిపల్ కమిషనర్ సమాధానం ఇస్తూ తాను బాధ్యతలు స్వీకరించిన అనంతరం పట్టణ ప్రణాళిక విభాగంకు సంబంధించిన వెబ్‌సైట్ నిలిచిపోయిందని, ఒక్క ప్లాను కూడా మంజూరు చేయలేదన్నారు. అవినీతికి సంబంధించి ఎటువంటి ఫిర్యాదులు ఉన్నా తనకు నేరుగా తెలియజేస్తే చర్యలు తీసుకుంటామన్నారు. కట్టడాలు ప్లానుకు విరుద్ధంగా నిర్మితమౌతున్న విషయం తన దృష్టికి వచ్చిందని దీనిపై చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. పదో వార్డు కౌన్సిలర్ బేరింగ్ మౌలాలి మాట్లాడుతూ గతం నుంచి తాను ప్రస్తావిస్తున్న అనేక సమస్యలు అపరిష్కృతంగానే మిగిలి ఉన్నాయని ఆరోపించారు. పట్టణంలో బస్ స్టాపుల ఏర్పాటుకు స్వచ్ఛంద సంస్థల సహాయం తీసుకుం దామని సూచించారు. వైసీపీ కౌన్సిలర్ వలేటి వెంకటే శ్వరరావు మాట్లాడుతూ పట్టణానికి చెందిన మురుగు గణపవరంను ముంచేత్తుందని, పలు మార్లు ఈ విషయంపై ఫిర్యాదు చేసినా పట్టించు కోవడం లేదన్నారు. ఇందుకు డీఈఈ రహీం సమాధానం చెబుతూ ఈ సమస్యను శాశ్వతంగా పరిష్కరించటానికి రోడ్డుకు ఇరువైపులా కాల్వల నిర్మాణం చేయటానికి ప్రణాళికలు సిద్ధం చేశామని వెల్లడించారు. వైసీపీ కౌన్సిలర్ వడితే కోట్యానాయక్ మాట్లాడుతూ తమ వార్డు పరిధిలో లీకుల సమస్య తీవ్రంగా ఉందని, నీరు కలుషమై వ్యాధులు వాప్తి చెందే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. కుక్కల సమస్య తీవ్రంగా ఉందని వీటిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యపై బేరింగ్ మౌలాలి సైతం కల్పించుకొని గతం నుంచి ఈ సమస్యపై మాట్లాడుతున్నా పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. పలువురు కౌన్సిలర్లు పట్టణంలో పెరుగుతున్న జ్వరాలు, తాగునీటి ఎద్దడి తదితర సమస్యలపై స్పందించారు.

విశాలాంధ్ర

సమస్యల పరిష్కారానికి కృషి : ఎమ్మెల్యే

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: పశ్చిమ నియోజకవర్గంలో ఎప్పటి నుంచో తిష్టవేసి ఉన్న ప్రజాసమస్యలు తన దృష్టికి వస్తున్నాయని, వీటి పరిష్కారానికి తప్పక కృషి చేస్తానని ఎమ్మెల్యే గల్లా మాధవి హామీనిచ్చారు. బుధవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. అనేక చోట్ల శివారు కాలనిలలో సరైన రోడ్లు, డ్రయినేజీ వ్యవస్థలు లేవని తమ సమస్యను పరిష్కరించాలని పలువురు మహిళలు కోరారు. కొత్త పెన్షన్లు, తొలగించిన పెన్షన్లను పునరుద్ధరించాలని కోరగా త్వరలోనే ప్రభుత్వం నుంచి మార్గ దర్శకాలు రాబోతున్నాయని అర్హులయిన ప్రతి ఒక్కరికి లబ్ది చేకూర్చే బాధ్యత తమ ప్రభుత్వం తీసుకుంటుందని హామీనిచ్చారు.

హాస్టళ్లలో మెనూ అమలు తప్పనిసరి : కలెక్టర్

విశాలాంధ్ర-నరసరావుపేట: ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలలో ప్రభుత్వ నిబంధనల మేరకు మెనూ పాటించాలని, అతిక్రమించిన వారిపై క్రమశిక్షణ, క్రిమినల్ చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు అన్నారు. స్థానిక కలెక్టర్ కార్యాలయంలోని పి.జి.ఆర్.ఎస్ హాలులో సాంఘీక, వెనుబడిన తరగతుల మరియు గిరిజన సంక్షేమ వసతి గృహాల నిర్వహణపై హాస్టల్ వార్డెన్లు, ప్రిన్సిపల్స్‌తో బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి వసతి గృహాల్లో మరుగుదొడ్ల నిర్వహణ సక్రమంగా పరిశుభ్రంగా ఉండేలా చూడాలన్నారు. నిరంతర నీటి సరఫరా, పరిశుభ్రత, ఫ్యాన్లు, వెలుతురు సరిగా ఉండేలా లైటింగ్ ఉండాలాన్నారు. వాతావరణ పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని అవసరమైన జాగ్రత్తలు పాటించాలన్నారు. ప్రభుత్వ నిబంధనలు విధిగా పాటించాలన్నారు. వసతి గృహాలలో విద్యార్థిని, విద్యార్థులతో పనులు చేయించరాదన్నారు. బాలికల వసతి గృహాలలో ప్రహరీ గోడ, ఫెన్సింగ్ తప్పని సరిగా ఉండాలన్నారు. నైట్ వాచ్మేన్లు ఉండాలన్నారు. ప్లస్ టూ వసతి గృహాలలో నైట్ వాచ్మేన్లు విధిగా పరిస్థితులు గమనించాలన్నారు. వచ్చేనెల 2వ వారం నుండి అధికారులతో కలిసి వసతి గృహాలను ఆకస్మిక తనిఖీ నిర్వహిస్తారన్నారు. గిరిజన సంక్షేమ వసతి గృహాల నిర్వహణ మెరుగుపరచుకోవలసిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సంఘీక సంక్షేమ శాఖ అధికారి ఓబుల నాయుడు, వెనుకబడిన తరగతుల అధికారి నాగేశ్వర రావు, గిరిజన సంక్షేమ శాఖాధికారి వరలక్ష్మి, సంఘీక సంక్షేమ శాఖ వసతి గృహాల జిల్లా కోఆర్డినేటర్ పద్మజ తదితరులు పాల్గొన్నారు.

టీటీడీ బోర్డు పాలకమండలి సభ్యురాలిగా జానకి దేవి

విశాలాంధ్ర-మంగళగిరి: పట్టణానికి చెందిన టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి తమ్మిశెట్టి జానకి దేవిని టీటీడీ బోర్డు పాలక మండల సభ్యురాలిగా నియమించారు. తమ్మిశెట్టి జానకి దేవి 2004 జరిగిన మంగళగిరి అసెంబ్లీ ఎన్నికల్లో టిడిపి బలపరిచిన బిజెపి అభ్యర్థిగా పోటీ చేసి ఓటమి చెందారు. 2009 సంవత్సరంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజారాజ్యం పార్టీ తరపున పోటీ చేసి ఓటమి చెందారు. రాష్ట్ర విభజన తర్వాత టీడీపీలో చేరారు. 2022 నుండి ఆ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధిగా పనిచేస్తున్నారు.

ప్రిన్సిపాల్‌కు సన్మానం

విశాలాంధ్ర-మంగళగిరి: ఆచార్య నాగార్జున విశ్వ విద్యా లయ మహాత్మా జ్యోతిరావు పూలే అధ్యయన కేంద్రం అధ్యర్యంలో ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య స్వరూప రాణికి బుధవారం ఘన సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే అధ్యయన కేంద్రం సంచాలకులు ఆచార్య ఎం.త్రిమూర్తి రావు మాట్లాడుతూ ఆచార్య స్వరూప రాణి ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్‌గా భాధ్యతలు స్వీకరించిన నాటి నుండి విద్యార్థులకు, పరిశోధక విద్యార్థులకు, అధ్యాపకు లకు అందుబాటులో ఉంటూ ఎటువంటి ఇబ్బందులు లేకుండా విధులు నిర్వహించారని, ఆర్ట్స్ కళాశాల అభి వృద్ధికి ఇతోధికంగా తోడ్పడనట్లు పేర్కొన్నారు. పరిశోధక విద్యార్థులకు విశ్వవిద్యాలయ ఫెలోషిప్స్‌ను త్వరితగతిన అందచేశారని కొనియాడారు. స్వరూప రాణి ఇంకా ఎన్నో ఉన్నతమైన పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. అధ్యయన కేంద్రం ప్రోగ్రామర్ బి.కోటియాదవ్, వాసుదేవ్, స్కాలర్ వి.నాగేశ్వరరావు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

రీ సర్వే భూ సమస్యల పరిష్కారానికి చర్యలు: జేసీ

విశాలాంధ్ర-దుగ్గిరాల: రైతులు వారి రీసర్వే భూ సమస్యలను అధికారులకు తెలియజేసి పరిష్కరించుకోవడానికి గ్రామ సభలు నిర్వహిస్తున్నామని జిల్లా జాయింట్ కలెక్టర్ భార్గవ తేజ్ అన్నారు. మండలంలోని కంఠంరాజు కొండూరు గ్రామంలో బుధవారం జరిగిన రి సర్వే భూముల గ్రామ సభలో తెనాలి సబ్ కలెక్టర్ సంజన సింహ, తహశీల్దార్ సునీత పాల్గొన్నారు. ఈసందర్భంగా రైతుల నుండి అర్జీలను స్వీకరించి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రైతులు వారి సమస్యలను అధికారుల దృష్టికి తీసుకొని వచ్చారు. రైతుల నుంచి వచ్చిన వినతులని సత్వరం పరిష్కరించాలని అధికారులకు ఆయన ఆదేశించారు. ముఖ్యంగా రీ సర్వేలో రైతుల సమస్యలు పరిష్కారం కోసం ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గ్రామ సభలను ఏర్పాటు చేశారు. రైతుల నుంచి వచ్చిన అర్జీ లపై సత్వర పరిష్కారానికి, రైతులకున్యాయం జరిగే విధంగా ఎటువంటి ఇబ్బందులు కలగకుండా రి సర్వే నిర్వహించనున్నట్లు అధికారులు తెలి పారు. మొత్తం ఏడు గ్రామాలకు సంబంధించి 338 అర్జీలను రైతుల వద్ద నుంచి స్వీకరించారు. కార్యక్రమంలో సర్వేయర్ గోపాల్ రావు, రీసర్వే డిటి ప్రశాంతి, ఆర్ఐ శివ త్రివేణి, వీఆర్వోలు కిషోర్, శ్రీనివాసరావు, విలేజ్ సర్వేయర్లు, రైతులు పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్లు స్వాధీనం

విశాలాంధ్ర-తుళ్లూరు: మండలంలో బుధవారం ఇసుక ట్రాక్టర్లను రెవెన్యూ సిబ్బంది, పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఎమ్మార్వో సుజాత ఆదేశాల మేరకు అదుపులోకి తీసుకున్నట్లు చెప్పారు. ఉచిత ఇసుక పాలసీలో జీవో నెంబర్ 66లో భాగంగా అవసరమైన వారికి మాత్రమే కేవలం ఆయా సచివాలయాలకు కేటాయించిన ప్రదేశాల నుంచి మాత్రమే ఇసుక తోలుకునేందుకు అనుమతి ఉందన్నారు. అవసరాలకు ఎవరైనా కావాలంటే ఫ్రీగా తీసుకోవడానికి ఆదేశాలు ఇచ్చి ఉన్నారు కాబట్టి అవకాశాన్ని ప్రజలు దరూ సద్వినియోగం చేసుకోవాలి. అమ్మాలనుకునే వారికి మాత్రం సపరేటుగా రీచ్‌లు ఉన్నాయి. అపుట్ సైడ్ రీచ్‌లో మాత్రం తీసుకోవాలని తెలిపారు. ఇతర ప్రదేశాల నుంచి వచ్చిన వారికి తుళ్ళూరు మండలంలో నుంచి ఉచిత ఇసుక తీసుకెళ్లడానికి అనుమతి లేద న్నారు. స్వాధీనం చేసుకున్న ట్రాక్టర్లకు జరిమానా విధించారు.

ప్రమిద దీపాలంకరణాలు.. దివ్య దీపావళికి సరికొత్త శోభ

విశాలాంధ్ర-రెంటచింతల: దీపావళి పండుగ వేళ.. దీపాలంకరణకు అత్యంత ప్రాధాన్యత ఉంటుంది. ప్రతి ఇంటిని దీపాలంకరణ చేయడంతో.. ప్రతి ఇల్లు దీపపు కాంతులతో వెలిగిపోతుంది. ఇంటి ముందు భిన్న రూపాల్లో ఉన్న ప్రమిదల్లో దీపాలు వెలిగిస్తే ఇంటి ఆవరణ అంతా అందంగా కనిపిస్తుంది. ఇంటిని నిత్య నూతనంగా చేసేవి ప్రమిదలే. కేవలం ప్రమిదలే కాకుండా ఇంటికి శోభ నిచ్చే విద్యుత్ దీపాల వైపు ఇప్పుడు ప్రతి ఒక్కరూ మొగ్గు చూపుతున్నారు. వెలుగులు విరజిమ్మే దీపావళి పండుగ వస్తుండడంతో తమ ఇళ్లను దీపాల కాంతులతో నింపేందుకు మహిళలు సిద్ధమవుతున్నారు. ప్రమిదలకున్న ప్రాధాన్యత దృష్ట్యా దీపావళికి సమయం ఆసన్నమవుతుండటంతో కొనుగోలుదారులను ఆకర్షించేలా కావలసిన సామగ్రి దుకాణాలలో దర్శనమిస్తోంది. భిన్న ఆకృతుల్లో ఉన్న ప్రమిదలు కొనుగోలుదారులను ఆకట్టుకుంటున్నాయి. దైవారాధన కోసం ప్రమిదలు కొనుగోలు చేసేందుకు ప్రజలు ఆసక్తి చూపుతున్నారు. దీపావళి అంటేనే దీపాల పండుగ. ఇంటి ముందు దీపాలు పేర్చి, టపాసులు కాల్చుకునే సంబరంగా జరుపుకునే పండుగ. ఒకప్పుడు సాంప్రదాయ పద్ధతుల్లో మట్టి ప్రమిదల్లో నూనె పోసి దీపాలు వెలిగించేవారు. అయితే మారుతున్న కాలక్రమంలో వెలుగుల పండగను మరింత ఆకర్షణీయంగా జరుపుకుంటున్నారు. విభిన్న ఆకృతుల్లో ఉన్న ప్రమిదలను వెలిగించి మహిళలు ఇంటికి సరికొత్త కాంతులను తెస్తున్నారు.

ట్రాఫిక్ సమస్య పరిష్కరించాలి

విశాలాంధ్ర-శావల్యాపురం: గ్రామంలో ట్రాఫిక్ సమస్య తీవ్రంగా ఉండడంతో వాహనదారులు, పాదచారులకు తీవ్ర ఇబ్బంది ఎదుర్కొంటున్నారని సిపిఎం మండల కార్యదర్శి కెవిఆర్ మోహన్ చంద్ అన్నారు. మండలంలోని ప్రధాన సెంటర్ వద్ద ట్రాఫిక్ సమస్యను సత్వరమే పరిష్కరించాలని ఎస్సై లేళ్ళ లోకేశ్వరరావుకు వినతి పత్రాన్ని అందజేశారు. రోడ్లపై వ్యాపారం నిర్వహించడం వల్ల ట్రాఫిక్ సమస్యలు ఏర్పడుతున్నాయని తెలిపారు.

శైవ క్షేత్రాల దర్శనానికి ఆర్టీసీ బస్సులు

విశాలాంధ్ర-వినుకొండ: రానున్న కార్తిక మాసాన్ని పురస్కరించుకుని వినుకొండ డిపో నుంచి పంచారామాలకు ప్రత్యేక అల్ట్రా డీలక్స్ బస్సులను నవంబర్ 3, 10, 17, 24 వ తేదీలలో ఏర్పాటు చేయనున్నట్లు డిపో మేనేజర్ నాగేశ్వరరావు బుధవారం తెలిపారు. ప్రయాణికులు ఒక్కొక్కరికి చార్జీ 1400 రూపాయలు ఉంటుందన్నారు. ఆదివారం రాత్రి 10 గంటలకు బస్సు స్థానిక డిపో నుంచి బయలుదేరి సోమవారం పంచారామాలను భక్తులకు చూపించుకొని మంగళవారం ఉదయం తిరిగి వినుకొండకు వస్తుందన్నారు. మరిన్ని వివరాల కొరకు సెల్ 99592 25431, 73828 88783, 73828 98320 సంప్రదించవచ్చన్నారు.

ప్రజలకు నూరి ఫాతిమా దీపావళి శుభాకాంక్షలు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : దీపావళి పండుగ పురస్కరించుకుని గుంటూరు పట్టణ ప్రజలకు దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు గుంటూరు తూర్పు నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త షేక్ నూరి ఫాతిమా పేర్కొన్నారు. బుధవారం తూర్పు నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మీడియాతో మాట్లాడుతూ చీకటి మీద వెలుగు, చెడు మీద మంచి, దుష్టశక్తుల మీద దైవశక్తి సాధించిన విజయానికి దీపావళి ప్రతీక అని అన్నారు. దీపావళి సందర్భంగా తెలుగు ప్రజలందరికీ సకల శుభాలు, సంపదలు, సౌభాగ్యాలు, విజయాలు కలగాలని ఆకాంక్షించారు. ప్రజలందరి జీవితాలు శోభాయమానంగా వెలుగొందాలని ఆమె కోరారు. ప్రతి ఇంటా ఆనంద కాంతులు విరాజిల్లాలని, అలాగే ప్రతి ఇంటా ఆనందాల దీపాలు వెలగాలన్నారు. వెలుగుల పండుగ దీపావళి తెలుగువారి జీవితాల్లో వేల కాంతులు నింపాలని ఆమె ఆకాంక్షించారు.

హైందవ ధర్మాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిది: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-వినుకొండ: దేశంలో హైందవధర్మాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. రాముడు, శ్రీకృష్ణుడు, గౌతమ బుద్ధుడు లాంటి ఎంతోమంది మహానుభావులు నడయాడిన ఈ పుణ్యభూమిపై పుట్టడం మనందరి అదృష్టంగా భావించాలన్నారు. వినుకొండ బోసుబొమ్మ సెంటర్‌లోని శ్రీ వాసవీ కల్యాణ మండపంలో బుధవారం విశ్వహిందూ మహాసంఘ్ భారత్ వారి ఆధ్వర్యంలో పల్నాడు జిల్లా స్థాయి హైందవ ధర్మ భజన సత్సంగ మండలి సమ్మేళనం జరిగింది. ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళలు భజన పాటలు వినిపించారు. అనంతరం మాట్లాడిన ఎమ్మెల్యే జీవీ ఇలాంటి భజన కార్యక్రమాలు భక్తిభావాన్ని పెంచి, భగవంతుడితో అవినాభావ సంబంధంలోకి తీసుకుని వెళ్తాయన్నారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లడానికి శివశక్తి ఫౌండేషన్ నుంచి తన వంతు సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయన్నారు. చాగంటి కోటేశ్వరరావు లాంటి వారిని కూడా తీసుకొచ్చి వినుకొండలో గొప్ప ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేయాలని సత్సంగం వారిని కోరుతున్నట్లు తెలిపారు. అందరు ధర్మం ఆచరిస్తూ మరో 10 మంది పాటించేలా చేస్తే చాలు సమాజం దానంతటదే మారుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. స్థానిక రామలింగేశ్వరస్వామి గుడి కమిటీని వేయాలని ఇటీవలే నిర్ణయించామని ఆయన తెలిపారు. మెట్ల మార్గం పునరుద్ధరణకు కూడా కృష్ణాంజనేయులు ఆధ్వర్యంలో కమిటీ వేస్తామన్నారు. ఆ మార్గం నిర్మాణానికి తనతో పాటు మాజీ ఎమ్మెల్యే మక్కెన, ఇంకా ఎంతోమంది విరాళాలు ప్రకటించారని తెలిపారు. ఇప్పటికే రామలింగేశ్వర స్వామి గుడి నిర్మాణానికి రూ.11 లక్షల విరాళం ప్రకటించానని, త్వరలోనే కొత్త కమిటీ ఏర్పాటైన తర్వాత ఆ మొత్తం అందిస్తామన్నారు. శ్రీరామచంద్రుడు ప్రతిష్ఠించిన ఈ రామలింగేశ్వరస్వామి గుడిని ఎంతో అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరం ఉందని, దానికి ప్రజలు కూడా తమవంతు సాయం అందించాలని కోరారు. సీఎం చంద్రబాబును అడిగిన వెంటనే నిధులు ఇచ్చారని, కొండపై ఇంకా బాగా అభివృద్ధి చేయడానికి, కల్యాణ మండపాలు నిర్మించడానికి రూ.2 కోట్లు మంజూరు చేశారని తెలిపారు. ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలు ఇంకా పెద్దఎత్తున జరుపుకోవడానికి తిరిదే కల్యాణ మండపం నిర్మాణానికి రూ.3 కోట్లను సీఎం చంద్రబాబు మంజూరు చేశారన్నారు. రానున్న రెండేళ్లలో త్వరితగతిన పూర్తిచేసి అందుబాటులోకి తెస్తామన్నారు.

గుడ్లవల్లేరు ఫార్మసీ కళాశాలలో జాతీయ సదస్సు

విశాలాంధ్ర-గుడ్లవల్లేరు: స్థానిక గుడ్లవల్లేరు లోని వివి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ కళాశాలలో బుధవారం ఫార్మాస్యూటికల్ రీసెర్చ్ ఇన్ క్లినికల్ ట్రయల్స్ ఇన్ ఇండియా గ్రోత్ ప్రొజెక్షన్స్ అండ్ కెరీర్ ఆపర్చునిటీస్ అనే అంశంపై సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు రిసోర్స్ పర్సన్ గా డాక్టర్ బి రామకృష్ణ డిప్యూటీ జనరల్ మేనేజర్ సన్ ఫార్మాసిటికల్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ గోర్గాన్ హర్యానా వ్యవహరించారని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ లక్ష్మణ్ రావు తెలిపారు. ఈ సదస్సులో డాక్టర్ వి రామకృష్ణ సదస్సు ముఖ్యాంశం పై ఓరల్ ప్రజెంటేషన్ ప్రదర్శించారు. ఈ సదస్సులో నూతన ఔషధ పరిశోధనలో గల వివిధ దశలను వివరించారు. నూతన ఔషధాన్ని మార్కెట్లోకి విడుదల చేసే ముందు జంతువుల పై మరియు మానవుల పై పరీక్షించి వాటి వల్ల కలిగే దుష్ప్రభావాలను అంచనా వేస్తారని తెలిపారు. ఇప్పుడున్న విజ్ఞానాన్ని వినియోగించుకొని కృత్రిమ మేధస్సును ఉపయోగించి ఔషధాన్ని పరిక్షించే ప్రయత్నం చేస్తున్నారని తద్వారా జంతువులు మానవులు లేకుండా పరీక్షలు చేసే అవకాశం ఉందని తెలిపారు. అలాగే విద్యార్థులంతా తమకు నైపుణ్యం ఉన్న రంగాన్ని ఎంచుకొని విజయం సాధించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ తో పాటు కోఆర్డినేటర్ టి కుందన మరియు అధ్యాపకులు డాక్టర్ ఎస్ కే అమీనాభి, డాక్టర్ పి.రవిష, డాక్టర్ టీ ప్రశాంతి, డాక్టర్ టీ. బాలకృష్ణ, బి సత్య శ్రీ పాల్గొని ముఖ్య అతిథికి మెమెంటోను బహుకరించి సత్కరించారు.

భవిత స్పెషల్ నీడ్ చైల్డ్ డెవలప్మెంట్ సెంటర్‌లో దీపావళి వేడుకలు

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): : భవిత స్పెషల్ నీడ్ చైల్డ్ డెవలప్మెంట్ సెంటర్లో దీపావళి వేడుకలు ఘనంగా నిర్వహించారు...ప్రత్యేక అవసరతులు ఉన్న విద్యార్థులు టపాసులు పే లుస్తూ స్వీట్స్ తినిపించుకొని తమ సంతోషాన్ని ఒకరితో ఒకరు పంచుకున్నారు... భవిత స్పెషల్ నీడ్ స్పెషల్ చైల్డ్ డెవలప్మెంట్ సెంటర్ నందు ప్రతి పండుగను వేడుకను మతాలకతీతంగా నిర్వహిస్తూ విద్యార్థుల్లో ఉత్సాహంతో పాటు సమానత్వాన్ని చాటి చెప్పేవిధంగా ప్రతి కార్యక్రమం నిర్వహిస్తున్నామని భవిత్ స్పెషల్ నీడ్ చైల్డ్ డెవలప్మెంట్ సెంటర్ ప్రిన్సిపాల్ జె సునీత తెలిపారు... సెంటర్ నందు ప్రత్యేక అవసరతలు ఉన్న విద్యార్థులకు అవసరమైన స్పీచ్ థెరపీ, ఫిజియోథెరపీ ఆక్యుపేషన్ థెరపీ వంటి సేవలను అందిస్తున్నట్లు భవిత్ స్పెషల్ నీడ్ చైల్డ్ డెవలప్మెంట్ సెంటర్ ప్రిన్సిపాల్ జె .సునీత తెలిపారు... భవానిపురంలో ఏర్పాటు చేసిన సెంటర్ ను ప్రత్యేక అవసరాలు ఉన్న విద్యార్థులు,తల్లి తండ్రులు వినియోగించుకోవాలని కోరారు ...ప్రత్యేక అవసరమైన విద్యార్థులను సమాజంలో సామాన్య విద్యార్థుల్లాగా తీర్చిదిద్దడంతోపాటు వారిలో తెలివితేటలను పెంపొందించడం సామాన్య పిల్లలుగా వారి పనులు వారు చేసుకునే విధంగా శిక్షణ అందిస్తున్నామని ప్రిన్సిపాల్ సునీత తెలిపారు... అనుభవం కలిగిన అధ్యాపక బృందంతో ప్రత్యేక అవసరతలు ఉన్న విద్యార్థులకు విద్యాబుద్ధులతో పాటు వారికి అవసరమైన సేవలను అందిస్తున్నట్లు ప్రిన్సిపాల్ సునీత తెలిపారు...సెంటర్ సేవలు వినియోగించుకునేందుకు 9985951397 నెంబర్ ను సంప్రదించాలని సునీత కోరారు... దీపావళి వేడుకల్లో ప్రత్యేక అవసరతలు ఉన్న విద్యార్థులతోపాటు వారి తల్లిదండ్రులు భవిత స్పెషల్ నీడ్ చైల్డ్ డెవలప్మెంట్ సెంటర్ సిబ్బంది పాల్గొన్నారు...

గోద్రెజ్ రాషిన్‌బాన్‌తో మిరప రైతులకు భరోసా

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): మిరప మొక్కలో కీలకమైన ఆర్థిక భాగమైనందున, మిరప సాగులో పువ్వులు విజయానికి అత్యంత కీలకం. ఈ కీలకమైన వాస్తవాన్ని గుర్తించి, ఈ కీలకమైన మొక్కల నిర్మాణాలను రక్షించే శాస్త్రీయ పరిష్కారాలను రైతులు స్వీకరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. పూత సమయం అంటే రాషిన్‌బాన్ సమయమని జిఏవిఎల్ క్రాప్ ప్రొటెక్షన్ బిజినెస్ సీఈఓ ఎన్.కె. రాజవేలు పేర్కొన్నారు. పంట నాటిన 45-75 రోజుల వద్ద రాషిన్‌బాన్ ఉపయోగించినప్పుడు, సమర్థవంతమైన పరిష్కారాన్ని అందిస్తుంది. ఇది ఒకసారి వినియోగిస్తేనే తామర పురుగు (త్రిప్స్), లెపిడోప్టెరాన్స్, పచ్చ దోమ (హాప్పర్స్), నల్లి (మైట్స్)తో సహా అనేక రకాల కీటకాలను నాశనం చేస్తుంది. శాస్త్రీయ విధానాన్ని అవలంబించడం ద్వారా గ్రాసియాతో ప్రారంభించి, రాషీన్‌బాన్ తో నాటిన 45-75 రోజుల యొక్క క్లిష్టమైన దశలో మిరప పంట పువ్వులను రక్షించడం ద్వారా మిరప రైతులు ఆరోగ్యకరమైన, చీడపీడలు లేని పంటలు, మెరుగైన దిగుబడులు, ఉజ్వల భవిష్యత్తును పొందవచ్చు" అని రాజవేలు తెలిపారు.

నాయి బ్రాహ్మణ ఆచార్యులను వీసీలుగా నియమించాలి

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని 17 విశ్వవిద్యాలయాలకు వైస్ ఛాన్సర్ నియామకం సందర్భంగా సమాజంలో అత్యంత వెనుకబడిన నాయి బ్రాహ్మణ సామాజిక వర్గానికి చెందిన ఆచార్యులకు కూడా అవకాశం ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ నాయి బ్రాహ్మణ సంక్షేమ సంఘం'ప్రధాన కార్యదర్శి అన్నవరపు బ్రహ్మయ్య మంగళవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు . ప్రజాస్వామ్య పద్ధతిలో వైస్ ఛాన్సర్ నియామకానికి ఉత్తర్వులు జారీ చేయటం అభినందనీయమన్నారు. స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు దాటిపోయిన నాయి బ్రాహ్మణ సామాజిక వర్గానికి చెందినవారు ఒక్కరు కూడా చట్టసభలో ప్రవేశించలేదని, సామాజికంగా వివక్షతకు గురవుతున్నారు. ఈ స్థితిలో కనీసం రాజ్యాంగ పదవి అయినా విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సర్ గా వారికి అవకాశం ఇవ్వాలని కోరారు. నిబంధనల ప్రకారం వైస్ ఛాన్సర్ పదవికి నాయి బ్రాహ్మణ సామాజిక వర్గంలో నలుగురు ఆచార్యులకు అర్హత ఉన్నది , ఆ నలుగురిలో ఒకరికిఅవకాశం ఇవ్వాలని కోరారు. గత ప్రభుత్వం వైస్ ఛాన్సర్ నియామకంలో ఒకే సామాజిక వర్గానికి ప్రాధాన్యత ఇచ్చిందని, బీసీల పక్షపాతి ఆయన తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం బీసీలలో అత్యంత వెనకబడిన నాయి బ్రాహ్మణులకు కూడా అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

హాకీ పోటీలకు విద్యార్థులు ఎంపిక

విశాలాంధ్ర-పమిడిముక్కల: జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పమిడిముక్కల లో 68వ ఎస్.జి.ఎఫ్ హాకీ ఆటల పోటీలకు ఎంపిక నిర్వహించినట్లు వ్యాయామ ఉపాధ్యాయుల ఇ.వి.నారాయణ తెలిపారు. బుధవారం స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఉమ్మడి కృష్ణాజిల్లా హాకీ పోటీలకు వివిధ పాఠశాలల చెందిన విద్యార్థులను ఎంపిక చేసినట్లు ఈ ఎంపికకు జిల్లా హాకీ సంఘ అధ్యక్ష కార్యదర్శులు సన్నిధి నాగ సాయి శ్రీనివాస్, హరికృష్ణ పర్యవేక్షణలో జరిగాయని నారాయణ తెలిపారు.కాగ పమిడిముక్కల లో నూతనంగా హాకీ క్లబ్ ఏర్పాటైందని అధ్యక్షు కార్యదర్శులు గా చక్కా ఆంజనేయులు ఇవటూరి సురేష్ లు ఎన్నికైనట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వి.వి.నారాయణ ఎంపిడిఓ విఠల్ పాల్ ఎస్ఐ బి.శ్రీను తదితరులు పాల్గొన్నారు.

నగరంలో నాల్గవ 'వరల్డ్ ఆఫ్ అమృతాంజన్' స్టోర్

విశాలాంధ్ర-విజయవాడ లబ్బీపేట: అమృతాంజన్ హెల్త్ కేర్, ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడలో తమ మొదటి ఫిజికల్ స్టోర్ 'వరల్డ్ ఆఫ్ అమృతాంజన్'ని ప్రారంభిస్తున్నట్లు సంస్థ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. చెన్నై, ఢిల్లీ మరియు అహ్మదాబాద్‌లోని స్టోర్‌లతో సహా 'వరల్డ్ ఆఫ్ అమృతాంజన్' అవుట్‌లెట్‌ల పెరుగుతున్న నెట్‌వర్క్‌లో కొత్తగా ప్రారంభమైన విజయవాడ స్టోర్ చేరిందన్నారు. ఈ విస్తరణ, భారతదేశం అంతటా వినియోగదారులకు తన నమ్మకమైన శ్రేణి ఉత్పత్తులను తీసుకురావాలనే అమృతాంజన్ యొక్క నిబద్ధతను ప్రదర్శిస్తుందన్నారు. విజయవాడలోని వినియోగదారులు ఇప్పుడు అమృతాంజన్ హెల్త్‌కేర్ యొక్క విభిన్న ఉత్పత్తుల పోర్ట్‌ఫోలియోను కొత్త స్టోర్‌లో నేరుగా పొందవచ్చున్నారు. ఇది వ్యూహాత్మకంగా సూర్యారావుపేట, ఏలూరు రోడ్డులో ఏర్పాటు చేయబడినదన్నారు. ఈ సందర్భంగా అమృతాంజన్ హెల్త్ కేర్ లిమిటెడ్ చీఫ్ సేల్స్ ఆఫీసర్ నారాయణన్ రామనాథన్ మాట్లాడుతూ, "విజయవాడ మాకు ముఖ్యమైన మార్కెట్, మరియు ఈ కొత్త స్టోర్ ఆంధ్రప్రదేశ్‌లో మా విస్తరణ వ్యూహంలో కీలక భాగమ్యాన్నారు. ఈ కొత్త స్టోర్ అందుబాటులో ఉన్న ఆరోగ్య సంరక్షణ ఉత్పత్తులు ద్వారా మాకు అధిక సంఖ్యలో కనెక్ట్ అవ్వడానికి అనుమతిస్తుంది " అని అన్నారు అమృతాంజన్ హెల్త్ కేర్ లిమిటెడ్ చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ మణి భగవతీశ్వరన్ మాట్లాడుతూ నేటి వినియోగదారులు సమర్థవంతమైన మరియు సరసమైన ఉత్పత్తులకు విలువ ఇస్తారని మేము అర్థం చేసుకున్నామనీ, ఆ అంచనాలను అందుకోవడానికి మేము కట్టుబడి ఉన్నామన్నారు. వారికి నొప్పి నిర్వహణ నుండి హైడ్రేషన్ వరకు సమగ్రమైన పరిష్కారాలను అన్నీ ఒకే చోట అందజేస్తున్నాము" అని అన్నారు.

ఎలక్ట్రానిక్స్ విద్యార్థులకు వర్క్ షాప్

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ.వి.ఎస్.ఆర్ ప్రభుత్వ డిగ్రీ మరియు పీజీ కళాశాల డిపార్ట్మెంట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ మరియు ఫిజిక్స్ ఆధ్వర్యంలో బుధవారం "ఐ.ఓ.టి యూజింగ్ అర్డినో" అనే అంశంపై వర్క్ షాప్ నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగావిజయవాడపీవీ సిద్ధార్థ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల డిపార్ట్మెంట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ హెచ్.ఓ.డి కె.ఎస్.వి సాంబశివరావు ముఖ్యఅతిథిగా పాల్గొని ఐ.ఓ.టి.నిజ జీవితంలో అన్ని రంగాలలో ఉపయోగపడే విధానంపై వివరించారు. అలాగేహ్యాండ్సఫ్ ఎక్స్పిరియన్స్ లో భాగంగా కొన్ని ఆర్డినోబోర్డ్స్ ఉపయోగించి అనేక సెన్సార్ ను ఆన్ మరియు ఆఫ్ చేస్తూ గ్యాస్ సెన్సార్,అల్ట్రాసానిక్ సెన్సార్, మాయిశ్చర్ సెన్సార్, కీప్యాడ్,ఎల్సిడిమాడ్యూల్, ఎల్ఈడి తదితర ప్రయోగాలను విద్యార్థులతో తో చేయించి ఆర్డినోబోర్డులో ప్రోగ్రాం జతచేసి వాటి పనితీరును గమనించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ ఎస మాధవి, వైస్ ప్రిన్సిపల్ కె.ఆర్.మంజుల, ఎలక్ట్రానిక్స్, ఫిజిక్స్ అధ్యాపకులు ఎస్ .కిరణ్మయి , డాక్టర్ ఎన్ కృష్ణమోహన్, డాక్టర్ ఎల్ వి కృష్ణారావు, గ్రంథాలయ పాలకులుడాక్టర్ టీ శ్రీకాంత్, అధ్యాపకులు డాక్టర్ వసుధ డాక్టర్ రజనీకాంత్ తదితరులుపాల్గొన్నారు.

మాకు న్యాయం చేయండి : బీసీ కాలనీవాసులు

విశాలాంధ్ర-ఘంటసాల : అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి కనీసం చనిపోయిన వారినైనా కృష్ణానదిలో తీసుకెళ్లేందుకు దారి కల్పించాలని కోరుతూ ఘంటసాల మండలం పాపవినాశనం గ్రామస్తులు బుధవారం తహసీల్దార్ బి.విజయ ప్రసాద్ కు బుధవారం అర్జీ సమర్పించారు. బీసీ కాలనీ వాసులు మాట్లాడుతూ పాపవినాశనంలోని ఎస్సీలకు సంక్షేమ అభివృద్ధి కోసం గత ప్రభుత్వాలు కృష్ణానదిలోని లంక భూములు కేటాయించారు. సొసైటీకి చెందిన ఎస్సీలు పాపవినాశనం గ్రామంలోని కృష్ణానదిలోకి ఎవరూ వెళ్లడానికి వీలు లేదంటూ కృష్ణా పుష్కరాలకు రూ.1 లక్షతో నిర్మించిన రోడ్డును ఐదు అడుగుల లోతు, నాలుగు అడుగుల వెడల్పు, 20 మీటర్ల పొడవున జేసీబీ సాయంతో భారీ గండి కొట్టారని వాపోయారు. ఎస్సీలు తప్ప మరే కులస్తులు నదిలోకి వెళ్లడానికి వీలులేదంటూ హుంకుం జారీ చేసినట్లు చెప్పారు. మా కాలనీలో ఎవరైనా చనిపోయినా, శవాన్ని తీసుకెళ్లడానికి గాని, పశువులు, మేకలు, గొర్రెలు, ఇతర మూగజీవాలు కృష్ణానదిలోని నీరు త్రాగడానికి వెళ్లేందుకు వీలు లేకుండా ప్రధాన రహదారి పై భారీ గండి ఏర్పాటు చేశారన్నారు. అధికారులు స్పందించి క్షేత్రస్థాయిలో పర్యటించి గండి పూడ్పించి తమకు కృష్ణానదిలోకి వెళ్లేందుకు దారి ఇప్పించాలని కోరారు. జి.వెంకట్రామయ్య, బి.హరీష్, డి.రాంబాబు, డి.వెంకట్రామయ్య, కె. బాచీ, జి.గోపిరాజు, కె.రాంబాబు, కె.ధనుష్, జి.జీసస్ బాబు, వి.హరివర్మ, కె.చంద్రం, డి.శ్రీను, డి.వెంకటేశ్వరరావు, జి.శ్రీనివాసరావు, తదితరులు ఉన్నారు.